# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 29, మార్చి, 2023 | 16 పేజీలు


## దేశంలో అగ్రగామిగా తెలంగాణ



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 53

సహర్

ఉ॥ 04 : 58



# పేదోడి ఫ్రిజ్‌లకు ఆదరణ కరువు



- మట్టి పాత్రలతో బహుళ ప్రయోజనాలు..
- ప్రాచీనకాలం నుంచి నేటి నవీన యుగం వరకు మట్టి పాత్రల వినియోగం
- సిల్వర్ పాత్రలు రావడంతో తగ్గిన ఆదరణ
- బతుకుదెరువును కోల్పోయిన శ్రామికులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:

సగటు మనిషి జీవన కుటుంబానికి మట్టి పాత్రలు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. ప్రాచీనకాలం నుండి నేటి నవీన యుగం వరకు మట్టి పాత్రల వినియోగానికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. తినే తిండి నుంచి వాడే పాత్ర వరకు మట్టితో తయారు చేసిన పాత్రలోనే వినియోగించేవారు. నేటికి వాటి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. నేటికీ సమాజంలో శుభ, అశుభ కార్యక్రమాలకు మట్టి పాత్రలను వినియోగిస్తున్నారు. కానీ కాల గమనంలో సిల్వర్ పాత్రలు మర్కెట్‌లోకి రావడంతో ఆదరణ తగ్గిందని చెప్పవచ్చు. వీటిపై ఆధారపడి జీవించే పలు శ్రామిక కుటుంబాలు బతుకు దెరువును కోల్పయాయని చెప్పవచ్చు. ఈమట్టి పాత్రలను పేదోడి ఫ్రిజ్‌లుగా పిలుస్తారు. వేసవి రావడంతో మట్టి పాత్రలు మార్కెట్‌లోకి వచ్చేశాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం వరకు ప్రతి ఒక్కరూ మట్టి పాత్రలను వినియోగించేవారు.

# ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా!



2 లో..


## నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు

### కళ్ళుండి చూడలేని అధికారులు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

163వ జాతీయ రహదారి అధికారుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. కళ్ళుండి చూడలేక చెవులు ఉండి వినలేని పరిస్థితుల్లో కొలువులు చేస్తున్నారు. ప్రమాదములు జరుగుతున్న పరిగణలోకి తీసుకోకుండా ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. మండలంలోని గోవిందరావుపేట, పసర గ్రామాల మధ్య రాఘవపట్నం ప్రాంతంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా హైవేపై నిర్మాణాలు చేపట్టింది.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి




16లో.. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## కేయూ వార్షిక బడ్జెట్ రూ. 389.53కోట్లు




16లో..

# వన్యప్రాణుల వధ

2 లో..



- వేటగాళ్ళ బాణాలకు దుప్పికి తీవ్రగాయాలు
- మేడారం వెల్లెరోడ్డులో చెక్‌పోస్ట్ వద్ద పసిగట్టిన ఉద్యోగులు
- మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలింపు

# మట్టి పాత్రలే... పేదోడి ఫ్రిజ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

మట్టితో తయారైన పాత్రల ఉపయోగం ఎంతో మంచిదని చెబుతున్నారు. ఈమట్టి పాత్రలను ఒక సామాజిక(కుమ్మరి) వర్గానికి చెందిన వారు ప్రత్యేకించి తయారు చేస్తారు. వీటిని అందంగా 10కాలాల పాటు వదిలంగా ఉండేందుకు తయారు చేయడంలో ఎంతో పేరు ఉంది. బానలు కుండలు, కడవలు, ఐరేండ్ల కుండలు, కురాళ్ల కుండలు, ఇలా వివిధ రకాల ఉపయోగపడే పాత్రలు ఎంతో నైపుణ్యంతో తయారు చేస్తారు. జిల్లా పరిధిలోని ఆయా మండలాల్లో గల పలు గ్రామాలు మట్టి పాత్రలను తయారు చేయడంలో పేరు ఎన్నిక సంపాదించాయి. కానీ సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోవడంతో మట్టి పాత్రల వినియోగం చాలా వరకు తగ్గిందని చెప్పవచ్చు. ప్రస్తుత కాల పరిస్థితుల్లో మార్కెట్లో వివిధ రకాల సామాగ్రి అందుబాటులోకి రావడంతో మట్టి పాత్రలకు గిరాకీ తగ్గిందనే వాదన కూడా వినవస్తోంది. దీంతో వీటిని తయారు చేసి జీవనం సాగిస్తున్న ఎంతోమంది శ్రామిక కుటుంబాలు నిరాశ్రయం అయ్యాయని చెప్పవచ్చు. విధి లేని పరిస్థితిలో తరతరాల నుంచి వస్తున్న కులవృత్తికి స్వస్తిబలికి బతుకుదెరువు కోసం ఇతర మార్గాలను అన్వేషించాల్సి వచ్చిందని శ్రామికులు చెబుతున్నారు. ప్రాచీనకాలం నుండి మట్టి పాత్రలకు విశేష ఆదరణ ఉంది. ముఖ్యంగా వేసవిలో తాగునీటి కోసం మట్టి పాత్రలనే వినియోగించే వారు. గతంలో బాటసారుల దాహార్తి కోసం గ్రామశివారులో చెట్టుకు భానలను ఏర్పాటు చేసేవారు. మట్టి పాత్రలో నీటిని సేవించడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మంచిదని పలువురు వాఖ్యనిస్తున్నారు. పూర్తిస్థాయిలో యాంత్రిక జీవనం సాగిస్తున్న సగటు మనిషి ప్రాచీనకాలం నాటి మట్టి పాత్రలను నేటికి వినియోగిస్తూ ఉన్నారని చెప్పవచ్చు. ఏదిఏమైనా ధనికులు, సంపన్న వర్గాలు, బడా బాబుల మాట అటు ఉంచితే పేదలు మాత్రం చాలా మంది ఇప్పటికీ మట్టి పాత్రలు వినియోగిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే మట్టి పాత్రలు బహుళ ప్రయోజనాలు కల్గిస్తాయని చెప్పడంలో సందేహం లేదు.

## ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా!

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ రహదారిని అనుకొని బంకు యాజమాన్యం వేసిన ఫుట్ పాత్ నిర్మాణాలు ఎత్తువంపులుగా మారి నీరు నిలువ ఉండి పలు వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. రాత్రి వేళల్లో ఇవి స్పష్టంగా కనపడకపోవడం అక్కడ వాహనాలు నిలిచి ఉంచడం వల్ల తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బి రహదారిని దాటి నేషనల్ హైవే వెంట ఫుట్ పాత్ నిర్మాణాలు చేపట్టిన ఇప్పటివరకు జాతీయ రహదారి స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా 163వ జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కన్నా ప్రాణాలు పోకముందే ప్రమాదాలను నివారించాలని స్థానికులు అంటున్నారు.

**రహదారిని ఆనుకుని వేసిన టైల్స్ తీసివేయమని చెప్పాము**

**విద్యాసాగర్ ఎన్‌హెచ్ 163**

పెట్రోల్ బంకు ప్రాంతంలో జాతీయ రహదారిని ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన టైల్స్‌ను తీసివేయాలని బంకు యాజమాన్యానికి సూచించడం జరిగింది. వాళ్ళు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వాళ్లపై చట్టరీత్యా చర్యలు చేపడతాము, వెంటనే టైల్స్ తీసివేసి ఆ ప్రాంతాన్ని సమతలంగా చేసి ప్రయాణికుల అందుబాటులో ఉంచుతాం అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం. ఎమ్మెల్యే సీతక్క



**రైతుల పాలిట శాపంగా మారిన ధరణి**

**రెవెన్యూ అధికారులు విలేకరికి రైతుల ఉసురు తీసుకుంటున్నారు**

**పైఅధికారులకు ఫిర్యాదు చేసిన సీతక్క**

**మంగపేట మార్చి28, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కొత్త చీపురుదుబ్బ, సంఘంపల్లి, తిమ్మాపూర్ గ్రామాలల్లో రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర స్ఫూర్తిగా రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్ యాత్రకు మద్దతుగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ ఇంటిఇంటికి సీతక్క కార్యక్రమంలో బాగంగా తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈసందర్భంగా మాట్లాడారు. మంగపేట మండలంలో రెవెన్యూ అధికారులు, ఒక పత్రికా విలేకరి, ఇద్దరు, ముగ్గురు బ్లాక్‌మేలర్స్ కుమ్మక్కై మండలంలోని అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ పనులు జరగకుండా అడ్డుపడుతున్నారని ప్రజలు తన దృష్టికి తీసుకు రావడం జరుగుతుందని మండలంలోని ప్రజలు, రైతులు, ఇళ్ళ నిర్మాణం కోసం మట్టి తెచ్చుకుంటే దానికి అడ్డు తగులు తున్నారని, ఇళ్ళు కట్టు కోవడానికి ఇసుక తెచ్చుకుంటుంటే అడ్డుపడుతున్నారు. స్వంత ట్రాక్టర్తో రోడ్డు నిర్మాణం కోసం మట్టి తీస్తే రెవెన్యూ అధికారులు వాటిని సీజ్ చేసి జరిమానా విధిస్తున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీతక్క ఆరోపించారు. ఈవిధంగా అనేక రకాలుగా రెవెన్యూ అధికారులు, పత్రికా విలేకరి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని సీతక్క ఆరోపించారు. ఇలాంటి వారిపై జిల్లా కలెక్టర్ దృష్టికి ఫోన్ ద్వారా వివరించడం జరిగింది ఆయన సానుకూలంగా స్పందించారు. విచారణ చేపట్టి న్యాయం చేస్తామని కలెక్టర్ తెలిపారని సీతక్క తెలిపారు. అదే విధంగా కొన్ని మండలాల్లో కొంత మంది రెవెన్యూ అధికారులు, ఐటిడిఏలో కొంత మంది అధికారులు ఏజంట్లను పెట్టుకుని రైతులను డబ్బులు ఇవ్వాలని ఇవ్వక పోతే నోటీసులు ఇస్తూ యాభ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితి ఉందని ఇటువంటి అధికారులను వదిలిపెట్టేది లేదని, నానియోజక వర్గ ప్రజలను ఇబ్బందులను పెడుతున్న అధికారులను ఉపేక్షించేది లేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూపాయలు 5లక్షలతో ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తామని 5వందలకు గ్యాస్ సిలెండర్ ఇస్తామని, 2లక్షల వరకు ఋణమాఫీ చేస్తామని, రైతులకు ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ తదితర పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోడు భూములకు పట్టాలు ఇస్తామని రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని సీతక్క హామీ ఇచ్చారు. తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి తెలంగాణాలో అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని సీతక్క కోరారు. ఈకార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ, కోడెం బాలక్రిష్ణ, కొంకతి సాంబశివరావు, అయ్యోరి యానయ్య, తూడి భగవాన్‌రెడ్డి, మురుకుట్ల నరేందర్, బండా జగన్‌మోహన్‌రెడ్డి, చాద మల్లయ్య, చౌళం వెంకటేశ్వర్లు, తుమ్మల ముఖర్జీ, పోడెం నాగేష్, ఎంపల్లి సమ్మయ్య, హిదయతుల్లా, కారుబోతుల నర్సయ్య, పెద్ది నర్సింహరావు, వెంగళ బుచ్చిరెడ్డి, పల్లికొండ యాదగిరి, మాసిరెడ్డి వెంకటరెడ్డి, లావుడ్య శ్యాంలాల్, సిద్దాబత్తుల జగదీష్, ఎర్రంగాని సురేష్, గూడూరి యాదగిరి, సున్నం సమ్మయ్య, భాస్కర్‌రెడ్డి, ముఖర్జీ, తాతినేని హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుడికుంటకు ఎఫ్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేస్తాం

**ఆర్ఐ రాజమణి, ఐబి డీఈ రవీందర్ రెడ్డి**

**వెంకటాపూర్, మార్చి 28, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని గుడి కుంట చెరువుకు ఎఫ్‌టిఎల్ అవధులు ఏర్పాటు చేయడానికి రెవెన్యూ, ఐబి అధికారులు సన్నద్ధమయ్యారు. గుడి కుంట వద్దకు మంగళవారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజమణి, ఐబి డీఈ రవీందర్ రెడ్డి, ఏఈ శ్రీకాంత్, సర్వేయర్ సుచిత్రలు వచ్చారు. ఈ సందర్భంగా ఐబి డీఈ, రైతులు , స్థలాన్ని కొనుగోలు చేసుకున్న లేతాకుల రఘుపతి రెడ్డి నుండి సమాచారం సేకరించారు. రైతులు ఈ చెరువు మూడు సర్వే నెంబర్లల్లో ఉంటుందని, చెరువుకు సంబంధించి ఎఫ్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేసి చెరువును కాపాడాలన్నారు. ఎఫ్‌పిఎల్ హద్దులు ఏర్పాటు చేశాక మిగతా భూమి గురించి మాకు సంబంధం లేదని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ, ఐబి అధికారులు మాట్లాడుతూ 357, 358, 359 సర్వే నెంబర్లను కొలిచి గుడికుంటకు ఎఫ్.టి.ఎల్ అవధులు నిర్మిస్తామని వారు తెలిపారు.

అప్పటి వరకు ఈ స్థలంలో ఏ విధమైనటువంటి పనులు చేయకూడదని, రైతులు కూడా సహనం పాటించాలని వారు కోరారు. శనివారం మూడు సర్వే నెంబర్లు కొలిచి గుడికుంటకు ఎల్‌టిఎల్ హద్దులు ఏర్పాటు చేస్తామని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శనిగరపు రమ రమేష్, మాజీ సర్పంచులు చాతరాజు శ్రీనివాస్, గుగులోతు విజయ, ఉపసర్పంచ్ మడికంటి శంకర్, రైతులు వీరయ్య, సత్యం, రాజయ్య, కృష్ణ, రాజు, వినోద్, గణేష్, అజయ్, ప్రవీణ్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## దేశంలో అగ్రగామిగా తెలంగాణ



**తొర్రూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం వచ్చాకే రాష్ట్రంలో అభివృద్ధి ప్రగతి పరుగులు పెడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సతీమణితో కలసి పాల్గొని మాట్లాడారు.. అనతికాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో తెలంగాణ సస్యశామలం అయిందని, రైతులకు కరెంట్, పెట్టుబడిసాయం,బీమా వంటి అనేక వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో తెలంగాణను మొదటిస్థానం సిఎం కేసీఆర్ నిలబెట్టారన్నారు. యువత కోసం ఉచిత కోచింగ్, మహిళలకు ఉచిత శిక్షణతోపాటు కుట్టుమిషన్, దేవాలయాలకు పునరుద్ధరణ వైభవం, మూడు దఫాలుగా దళితులందరికి దళితబంధు, అర్హులైన వారందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇలా అనేక ప్రజా ఉపయోగకర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సిఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బీఆర్ఎస్‌కు పట్టం కడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల వధ

**తాడ్వాయి ప్రభాతవార్త :**

వేటగాళ్ల బాణాలకు తీవ్రంగా గాయపడిన వన్యప్రాణి దుప్పి మేడారం అడవుల్లో అటవీఅధికారుల కంట పడింది. తాండ్వాయి సమీపంలో తీవ్రంగా గాయపడి రక్తస్రావం అవుతున్న దుప్పిని చూసిన అటవీ అధికారులు వైద్యం నిమిత్తం వరంగల్ పట్టణానికి తరలించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, సుభాష్, రవి, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

## రూ.2లకే మినరల్ వాటర్ ఇవ్వాలని రాస్తారోకో

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

రూ.2లకే క్యాను మినరల్ వాటర్ ఇవ్వాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పసరా గ్రామస్తులు 163వ జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.సంజీవ మాట్లాడుతూ.. గ్రామప్రజలు కలుషిత నీరు త్రాగడం వల్ల దగ్గు, జలుబు, గొంతునొప్పి లాంటి సమస్యలకు గురవుతున్నారని అధిక ధరలు పెట్టి ప్రైవేట్ షాప్‌ల వద్ద త్రాగునీరు కొనే స్థితిలో లేరని గ్రామపంచాయతీ అధికారులు కనీస అవసరమైన త్రాగునీరు అందించలేకపోతున్నప్పటికీ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుకు ఎలా సెలెక్ట్ చేస్తారని ఆయన విమర్శించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి పంచాయతీ ఆఫీస్ వద్ద వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి వారం రోజులలో రూ.5 వాటర్ అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొంది రాజేష్ మహిళా సంగం ఐద్వా జిల్లా కో కన్వీనర్ మంచాల కవిత, పాయం శారద, పద్మ, స్రవంతి, డివైఎఫ్ఐ మండల నాయకులు సిరిపెల్లి జీవన్, పిట్టలఅరుణ్, మాదాస్ శ్రావణ్, జిట్టబోయిన గణేష్, సీతారామరాజు, సాదు శ్రీను, జనగాం జానీ, కదారి అశోక్, రామకృష్ణ, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ న్యాయవేదిక జిల్లా కమిటీ నియామకం

**ములుగు జిల్లా అధ్యక్షుడిగా వెంకటమల్లయ్య**

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొంతం రాజన్న**

**ములుగు, మార్చి 28, ప్రభాతవార్త :**

సామాజిక ముదిరాజ్ న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షుడి ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన శానబోయిన వెంకట మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటాపూర్ మండలం వెళ్లర్లపల్లె క్రాస్ కు చెందిన కొంతం రాజన్నలను ఏకగ్రీవంగా నియమిస్తూ సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా లింగయ్య పటేల్ ఆధ్వర్యంలో ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట మల్లయ్య ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా చాలా కాలంగా సేవలందిస్తున్నారు. ఇంచర్ల గ్రామ సర్పంచ్‌గా కూడా సేవలు అందించారు. ఈ సందర్భంగా చల్లా లింగయ్య పటేల్ సకల కులాల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొని ముదిరాజ్‌లు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ఎదగాలని తెలిపారు. తెలంగాణ సాధన కోసం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో సామాజిక న్యాయం కోసం మరోసారి పోరాటానికి నాయకత్వం వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజులకు స్థానం లేకపోవడం బాధాకరమని ఆవేదన చెందారు. ముదిరాజులు సామాజిక ఆర్థిక రాజకీయ వాటాకోసం చేస్తున్న పోరాటానికి సిద్ధమై సామాజిక న్యాయ వేదికలో తమ వెంట నడిచి రావాలని వెంకట మల్లయ్య, కొంతం రాజన్న పిలుపునిచ్చారు.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

మొగుళ్లపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండలంలోని కొరికిషాల వాగులో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం కొరికిశాల మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న రంగాపురం గ్రామానికి చెందిన బండారి అఖిల్(14) ఈనెల 27(సోమవారం)న పాఠశాలకు వెళ్లకుండా తన తోటి ఐదుగురు స్నేహితులతో కలిసి కొరికిశాల గ్రామ శివారులోని వాగులో సరదాగా ఈత కోసం దిగగా బండారి అఖిల్, ఉర్సుల హర్షవర్ధన్ నీట మునిగి పోయారు. నీట మునిగిన విషయాన్ని తోటి విద్యార్థులు గమనించి భయాం దోళనకు గురై విషయాన్ని గోప్యంగా ఉంచారు. సాయంత్రం వరకు పిల్లలు ఇంటికి రాకపోవడంతో తోటి స్నేహితులలో ఒకరిని విచారించగా వాగులోకి ఈతకు వెళ్లినట్లు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం అర్ధరాత్రి ఒక విద్యార్థి మృతదేహం, మంగళవారం వేకువ జామున మరొక విద్యార్థి మృతదేహం వాగులో లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. ఉర్సుల కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.





-మృతుల కుటుంబాలకు పరామర్శ..

వాగులో పడి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను చిట్యాల లోని సివిల్ ఆసుపత్రిలో మంగళవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం కల్పించారు. ఈపరామర్శలో జడ్పీటీసీ జోరుక సదయ్య, సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపిటీసీ ఎర్రబెల్లి వనిత-పున్నం చందర్ రావు తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రఘునాథపల్లి, మార్చి28 ప్రభాతవార్త :

మండల ప్రజలు, యువకులు ముఖ్యంగా లోన్ అప్స్ పట్ల ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వీరేందర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద సాయంత్రం ఆయన ప్రజలకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండాకాలం ప్రజలు దొంగతనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100డయల్‌కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని తెలిపారు.గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకుని దొంగతనాలను నిర్మూలించాలని ఆయన తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరి ధాన్యాలపై అవగాహన

నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త



పోషణ పక్వడలో భాగంగా నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెడ్‌మాస్టర్ కే.సాంబయ్య ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించారు. వార్డెన్ వీరమ్మ, మోడల్ సూపర్‌వైజర్ రూస్ని రాణి, శ్యామలదేవి, మిల్లెట్స్‌పైన అవగాహన కల్పించారు. గ్రామ కార్యదర్శి వై.యాదగిరి మాట్లాడుతూ పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు. పిల్లలతో యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిజ్ఞ- చేయించారు. అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసన చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కే.సరిత, జీ.విజయ, డీ.సమ్మక్క, కే.పార్వతి, పీ.నిర్మల, యూ.సుజాత, కే.శ్రీలత, పీ.రుక్మిణి, యూ.ఉర్మిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి



చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన కామగోని వంశీ- దీపిక దంపతుల పుత్రుడు విలోహిత్ జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పలుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తప్పెట రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే పరీక్షా ప్యాడ్స్, పలుకలు పంచడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లడే రవీందర్, రవి, గంగాధర్, బ్రహ్మచారి, కామగోని సూరయ్య, పండుగ నరేందర్, నిమ్మనబోయిన రాజు, తప్పెట అఖిల్, కంకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన స్థల పరిశీలన



చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ నిర్వాహణకు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. అమీనాబాద్ క్లస్టర్ పరిధిలో ఈ నెల 31న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో తొలి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఇందుకోసం క్లస్టర్ పరిధిలోని అమీనాబాద్, పత్తినాయక్‌తండా, లింగగిరి తోపనగడ్డతండా, బాపునగర్, కందిగడ్డతండా, శంకరంతండా, ఖాదర్‌పేట, గొల్లపల్లి, గొల్లభామతండా, సూర్యపేటతండా గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జిలు ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండిరఫి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపిపి కేతిరి వీరారెడ్డి, బాల్నె వెంకన్నలు అమీనాబాద్‌లో స్థలాన్ని పరిశీలించారు. సమ్మేళనం కోసం ఏర్పాట్లు వేగవంతంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌పేట ఎంపిటిసి దారావత్ శ్రీను, సర్పంచ్‌లు స్వామినాయక్, శ్రీనివాస్, కదారి సాయిలు, అమ్మరాజేశం, పరకాల రాజన్న, గుగులోతు కృష్ణ తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు



## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న వాహనాన్ని గూడ్స్ వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు**

**ఒకరు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు**

రాయపర్తి, మార్చి 28, ప్రభాతవార్త



మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున ఆగి ఉన్న గూడ్స్ వాహనాన్ని ఆర్టీసీ బస్సు డీకొనడంతో ఒకరు మృతిచెందారు. స్థానిక ఎస్ఐ బండారి రాజు తెలిపిన కథనం ప్రకారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం రోళ్లబండ తండాకు చెందిన రైతు దారావత్ శ్రీను(46, గూడ్స్ వాహనంలో మిర్చి లోడుతో వరంగల్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై గూడ్స్ వాహనం టైర్ పంచర్ కాగా వాహనాన్ని పక్కకు ఆపి టైర్ మార్చే క్రమంలో వెనుక నుండి అతివేగంగా ఆర్టీసి బస్సు వచ్చి ఢీకొట్టడంతో రైతు దారావత్ శ్రీను అక్కడికక్కడే మృతి చెందగా దారావత్ శ్రీను బాదావత్ వెంకన్నలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గాయపడిన వారిని 108 వాహనంలో వర్ధన్నపేట సిహెచ్‌సికి తరలించారు. మృతుడి భార్య బాదావత్ బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మొగుళ్లపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

కాలు జారీ తలకు బలమైన దెబ్బ తగిలి ఎంజిఎం హస్పిటల్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద కోమటి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన గడ్డం భూమయ్య(55) ఈనెల 26న సాయంత్రం మూత్ర విసర్జన కోసం బయటికి వెళ్లగా సిసి రోడ్డు పక్కన గల సైడ్ మోరీలో కాలు జారి పడి తలకు బలమైన దెబ్బ తగిలి రక్తస్రావమై లేవలేని పరిస్థితిలో ఉండగా మృతుని కొడుకు గమనించి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 28న మృతి చెందాడు. మృతుని కుమారుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

## పిడుగుపడి ఆవు, దూడ మృతి

చిల్పూర్, మార్చి28 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామ రైతు గొడుగు యాదగిరికి చెందిన ఆవు, లేగదూడ మంగళవారం పిడుగుపడి మృతిచెందయి. దీంతో రైతు యాదగిరి ఆవేదన వ్యక్తం చేస్తూ పంటకు ఆసరా అయిన ఆవు పిడుగుపాటుకు మృతిచెందడంతో దాదాపు లక్షరూపాయల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు యాదగిరి కోరారు.

## బస్టాండ్‌లో వాటర్‌కూలర్ ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి28 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన కేంద్ర ంలోని బస్టాండ్‌లో వాటర్‌కూలర్‌ను కంట్రోలర్ రఘువీర్ మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రయాణీకుల దాహన్ని తీర్చడానికి వారి సౌకర్యార్థం ఆర్టీసీ ఎండి.సజ్జనార్ ఆదేశాను సారం పై అధికారుల సూచనల మేరకు వాటర్‌కూలర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాటారం వార్త

# బాలల హక్కుల రక్షణకు బాలల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి

**-ఇంచార్జ్ డిసిపిఓ వెంకటస్వామి**

*మల్హర్‌రావు, మార్చి 28, ప్రభాతవార్త*



బాలల హక్కుల రక్షణకు గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ(వీసీపీసీ)లు కృషి చేయాలని ఇంచార్జ్ డిసిపిఓ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మల్లారం గ్రామంలో సర్పంచ్ గోనె పద్మ-శ్రీనివాస రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి డీసీపీఓ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో బాల సమస్యలను గుర్తించి, పరిష్కరించడానికి సర్పంచ్ అధ్యక్షతన ప్రతి నెల గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ దత్తతలు వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరుగకుండా గ్రామ ప్రజలకు, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను మండల స్థాయి కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. వీసీపీసీలు సమర్థవంతంగా పని చేసినప్పుడే బాలల సమస్యలు పరిష్కరించబడుతాయని డీసీపీఓ అన్నారు. ఈసందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించి, బాలల పరిరక్షణ కమిటీల పని తీరును తెలియజేసే పుస్తకాన్ని సర్పంచ్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, డీసీపీయూ సోషల్ వర్కర్ లింగారావు, చైల్డ్‌లైన్ సభ్యురాలు సుప్రియ, అంగన్‌వాడీ టీచర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సరీలలో మొక్కలు 100శాతం మొలకెత్తేలా చూడాలి

**-యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**


*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*



నర్సరీలలో మొక్కలు 100శాతం మొలకెత్తేలా చర్యలు చేపట్టాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, గంగారం గ్రామాలలో ఏర్పాటు చేసిన నర్సరీలను ఉపాధి ఏపిఓ ఎన్.వెంకన్నతో కలిసి పరిశీలించారు. ప్రతి ఒక్క మొక్క బతికే విధంగా రోజుకు రెండు పూటలా నీరు పట్టించాలని అన్నారు. మొక్కలు మొలకెత్తని బ్యాగులలో స్థానిక మొక్కలను విత్తేలా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, వాచర్‌లకు సూంచిచారు. అనంతరం విలాసాగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరాన్ని పరిశీలించి యంపిడిఓ శంకర్ నాయక్ కంటి పరీక్షలు చేసుకున్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, ఆయా నర్సరీల వాచర్‌లు ఉన్నారు.

## యంపిడిఓ ఆంజనేయులుకు ఘన సన్మానం

*మహాముత్తారం, మార్చి 28, ప్రభాతవార్త*




మండలంలోని మీనాజీపేట గ్రామంలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులును సర్పంచ్ ముత్యాల రాజు యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డిలు శాలువాతో ఘనంగా సన్మానించారు. హనుమాన్ ఆలయం వద్ద ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా యంపిడిఓ పెద్ది ఆంజనేయులును సన్మానించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు కార్యదర్శి వేణు, హనుమాన్ ధీక్షాపరులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*

కాటారం మండలంలో ముఖ్యమంత్రి సహయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను నలుగురు లబ్దిదారులకు ఎంపిపి పంతకాని సమ్మయ్య చేతుల మీదుగా అందజేశారు. విలాసాగర్ గ్రామానికి చెందిన పప్పుల బాలరాజుకు రూ.15,500, ప్రతాపగిరికి చెందిన జక్కుల పోసక్కకు రూ.42,000, గంగారంకు చెందిన పప్పుల రవితేజకు రూ.35,500, దామెరకుంటకు చెందిన అనపర్తి రామయ్యకు రూ.15,00ల చెక్కులను అందజేసినట్లు ఎంపిపి సమ్మయ్య తెలిపారు. వారితో పాటు వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, నాయకుఉల గడ్డం కొమురయ్య, సారయ్య తదితరులు ఉన్నారు.



## నేటి నుండి రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు

*కాళేశ్వరం(కాటారం), మార్చి 28, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయం అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో నేటి నుండి శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ మహేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. నేడు బుధవారం రాత్రి 8గంటలకు స్వామి వారి ఎదురుకోలు సేవ, రేపు గురువారం ఉదయం 10:05నిమిషాలకు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**-ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్**

*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*



ఈనెల 31న ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ కాటారం మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ మంగళవారం పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కాటారంలో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశాల్లో పెట్టాలనే డిమాండ్‌తో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లేని యెడల బిజేపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుతామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌సి కాటారం మండల ఇంచార్జ్ చంద్రగిరి అశోక్, ఎమ్మార్పిఎస్ కాటారం మండల నాయకులు మంతెన రాకేష్, మంతెన చిరంజీవి, నరేష్, శ్రావణ్, సాజన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిది

**-బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి**

**-అందరీ కండ్లలో వెలుగు చూడాలన్నదే కేసిఆర్ లక్ష్యం**

*పలిమెల(కాటారం), మార్చి 28, ప్రభాతవార్త*



కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరంలాంటిదని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. అందరీ కండ్లలో వెలుగు చూడాలన్నదే సిఎం కేసిఆర్ అభిమతమని తెలిపారు. కావున పలిమెల మండలంలోని ప్రజలందరూ ఉచిత కంటి పరీక్షలు చేపించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కంటి వెలుగు శిభిరం వద్ద కంట పరీక్షలు చేపించుకొని మాట్లాడారు. తెలంగాణ అందత్వ నివారణగా మార్చడమే ధ్యేయంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. కంటి పరీక్షల కోసం సూదూర ప్రాంతాలకు వెళ్లి వేలకువేలు ఖర్చు చేసి అప్పుల పాలవ్వద్దని సూచించారు. మండలంలో నిర్వహించే ఉచిత కంటి వెలుగు కేంద్రాలలో కంటి పరీక్షలు చేసుకొని ఉచిత సలహాలు, సహాయం పొందాలని, అవసరం అయినా వారికి వెంటనే కండ్లజోడ్లను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఉచితంగా కంటి ఆపరేషన్‌ల కోసం పంపించడం జరుగుతుందని పలిమెల మండల ప్రజలకు సూచించారు.

## అనాధ పిల్లలకు చేయూతనిచ్చిన సిఎన్ఆర్

**-విద్యాభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి**

**-తక్షణ సాయంగా ఆర్థిక సాయం అందజేత**

*కాటారం, మార్చి 28, ప్రభాతవార్త*

మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన పిట్టల బాపు-అనంత ఇద్దరు భార్య భర్తలు. కాగా ఇద్దరు అనారోగ్యంతో మరణించారు. దీంతో వారి సంతానంగా ఉన్న ముగ్గురు పిల్లలు (రాజకుమార్, రశ్మిత, రంజిత్) 14సంవత్సరాల లోపు పిల్లలే ఉన్నారు. దీంతో చదువు మధ్యలోనే మానేశారు. దీంతో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ చల్ల నారాయణ రెడ్డి విషయం తెలుసుకున్న వెంటనే వారి ఆర్థిక పరిస్థితుల రీత్యా ఆర్థిక సహకారం అందజేశారు. పిల్లలకు మంచి భవిష్యత్ చదువుతోనే సాధ్యమవుతాయని, పిల్లలను మంచి పాఠశాలలో చేర్పించి వారికి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తానని తెలిపారు. విద్య పరంగా అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు డోలి అర్జయ్య, పిట్టల లక్ష్మీమల్లు, రాజయ్య, మద్ది లక్ష్మయ్య, ధర్మయ్య తదితరులు ఉన్నారు.

## హనుమాన్ ఆలయంలో ధ్వజ స్థంభం ప్రతిష్టాపన

*మహాముత్తారం, మార్చి 28, ప్రభాతవార్త*



మండలంలోని మీనాజీపేట గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో సర్పంచ్ ముత్యాల రాజు ఆధ్వర్యంలో గ్రామస్థులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వేద పండితులచే ప్రత్యేక పూజలు హోమాన్ని నిర్వహించి ధ్వజ స్థంభ ప్రతిష్టాపనను నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా భక్తులు, ప్రజలు, హనుమాన్ మాలాదారులు అధిక సంఖ్యలో పాల్గొనగా హనుమాన్ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. గ్రామస్థులు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, తహశీల్దార్ పాలకుర్తి మాధవి, కార్యదర్శి వేణు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి దిశగా కార్యకర్తలు కృషి చేయాలి

## -ఎమ్మెల్యే ఆరూరి సమీక్షా

*పర్వతగిరి, మార్చి 28, ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధి దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతంపై పర్వతగిరి మండల సమన్వయ కమిటీతో హన్మకొండ హంటర్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ మండలంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. మండల పరిధిలోని గ్రామ గ్రామానికి స్వయంగా సమన్వయ కమిటీ వెళ్లి



గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, అమలుతీరుపై గ్రామ ప్రజలతో చర్చించాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మధ్య సమన్వేయం చేయాలని తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన పర్వతగిరి ఎస్ఐ దేవేందర్

*పర్వతగిరి, మార్చి 28, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని పర్వతగిరి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్ఐ దేవేందర్ సందర్శించి అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన ఐరన్ మెట్లు ఇతరాత్ర సమస్యలను తెలుసుకొని త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని దగ్గరలోని వెల్డర్‌ను పిలిచి ఈ సమస్యను తొందరగా పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో ఈ పెండింగ్లో ఉన్నటువంటి పనిని పూర్తి చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

*నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త*

నర్సంపేట మండలం గుంటూరు పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ ప్రారంభించారు. మంగళవారం గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి 2వ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. డాక్టర్లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కందుల అజయ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*రాయపర్తి, మార్చి 28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో ఏ ఒక్కరూ బాధపడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలను దూరం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెడుపాక కుమార్, మండల పార్టీ అధికార ప్రతినిధి తక్కెళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఉప సర్పంచ్ కన్నెకంటి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు నాగపూరి సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు జగన్, పార్టీ ముఖ్య నాయకులు చెడుపాక ఎల్లయ్య, డాక్టర్‌లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్తలు త్యాగాలకు సిద్ధం కావాలి

*భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త*

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కోసం కార్యకర్తలు త్యాగాలకు సిద్ధం కావాలని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షను డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య నారాయణరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడికి రాహుల్‌గాంధీని అడ్డుకునే శక్తి లేక కుట్ర పన్ని పార్లమెంట్‌లో సభ్యత్వం వేటు వేయటం జరిగిందని ఆరోపించారు. తన ఆస్తుల కోసం మోడీ యావత్ దేశం మొత్తంను కొల్లగొడుతూ రాహుల్‌గాంధీని నేరుగా ఎదుర్కోనే సత్తా లేకుండా ఇటువంటి నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. దేశ ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పాదయాత్ర నిర్వహించటంతో



జీర్ణించుకోలేని ప్రధాని మోడీ దొడ్డి దారిన రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయించటం జరిగిందిన ఆరోపించారు. గత నెల 7న మోడీ సర్కార్ చేస్తున్న కుంబకోణాలను ఘాటుగా విమర్శించటం జరిగిందని అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రానున్న రోజులలో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం జరిగిందని అన్నారు. టీపీసీసీ సభ్యులు చల్లూరి మదు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సింఎంపిఎఫ్ పత్రాలను అందజేసిన మేనేజర్

*భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో కార్మికులకు సంబందించిన సిఎంపిఎఫ్ చిట్టీలను మంగళవారం గని మేనేజర్ వెంకట్రావు అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీఎంపీఎఫ్ కార్యాలయం నుండి బ్యాలన్స్‌కు సంబందించిన వివరాల పత్రాలను కార్మికులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సీనీయర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్ సాధన్, సూపరెండెంట్ ప్రసాద్‌రావు, నాయకులు కొచ్చేర్ల రవికుమార్, మాటేటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

*భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అందజేశారు. జంగేడు రోడ్డులోని పాత కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనిఫాం, కొబ్బరినూనే డబ్బాలు, సబ్బులు, బెల్లం, టవల్, చీరలు, చేతి గ్లౌజులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారదనారాయణ, జక్కం రవికుమార్, ముంజంపల్లి మురళీధర్, నూనే రాజు, మేకల రజితమల్లేష్, చల్లా రేణుక, వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రశాంతికుమారి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనుల పరిశీలన

*భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజి భవన నిర్మాణ పనులను మంగళవారం కలెక్టర్ భవేష్‌మిశ్రా పరిశీలించారు. జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరం నుండి మెడికల్ కాలేజి తరగతులు ప్రారంభించే నేపద్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






# రాహుల్‌గాంధీపై వేటు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### సంకల్ప సత్యాగ్రహ

### దీక్షలో పాల్గొన్న దొంతి

**నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త**

అప్రజాస్వామికంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం రాహుల్‌గాంధీపై వేటు వేయడం అది ప్రజాస్వామ్యానికే గొడ్డపెట్టు అని మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో సంకల్ప సత్యాగ్రహ దీక్షలో దొంతి పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో వ్యవస్థలు అన్నింటినీ వారి రాజకీయ ప్రయోజనాలకు ఉయోగించుకుంటున్నారు అని, చివరకు దేశంలో అత్యంత గౌవరనీయమైన న్యాయ వ్యవస్థను వాడుకొని వారురాహుల్ గాంధీ మీద అనర్హత వేటు వేశారు. మొదట ఉన్న జడ్జి రాహుల్ గాంధీకి ఎటువంటి చర్యలు లేకుండా తీర్పు వచ్చే సమయంలో కేస్ వేసిన వ్యక్తే సుప్రీం కోర్టులో ఆ కేస్ కోసం స్టే తీసుకవచ్చి అక్కడ ఉన్న జడ్జిని బదిలీ చేసి వారికి నమ్మకమైన జడ్జిని నియమించి ఆ తరువాత సుప్రీం కోర్టులో వెనుకకు తెచ్చి నెల రోజుల్లో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష వేయడం



లోనే వారు న్యాయస్థానాలను సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని అన్నారు. కనీసం న్యాయ నిపుణుల సలహా గానీ, సీనియర్ అధికారుల సలహా గానీ లేకుండా 24 గంటల లోపు పార్లమెంట్ సెక్రటరీ ద్వారా అనర్హత వేటు వేయడం చాలా విడ్డూరం అని అసలు అవమానించడం అంటే అధి చేసింది మీరు గాంధీ కుటుంబాన్ని, అతి నీచంగా మాట్లాడింది బీజేపీ వారే రాహుల్ నీ పప్పు అని అన్నది మీరే అని అన్నారు. ఎక్కడ ఏ తప్పూ చేసినా బీజేపీలో చేరితే పునీతులు అవుతారు అని బీజేపీలో మొత్తం తప్పులు చేసిన వారే చేరుతారు అని రానున్న రోజుల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నది అని అందుకు మనమందరం ఇప్పటి నుండే సిద్ధంగా ఉండి మన నాయకుల మీద ఎవరైనా అవాకులు చెవాకులు పేలితే వారికి తగిన రీతిలో బుద్ధ చెప్పాలని అందుకు మనం అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. దేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటి రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పార్వతమ్మ, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట కౌన్సిలర్ సాంబయ్య, నర్సంపేట కన్వీనర్ తక్కెలపల్లి రవీందర్‌రావు, నెక్కొండ మరియు చెన్నారావుపేట నర్సంపేట నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, బానోత్ గోపాల్ నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, చిట్యాల తిరుపతి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రాహుల్ గాంధీకి మద్దతుగా సంకల్ప దీక్షలో పాల్గొన్నారు.

# అన్న ఇంటికి కన్నం వేసిన తమ్ముడు అరెస్టు

**వరంగల్‌క్రైమ్, మార్చి 28, ప్రభాతవార్త**

స్వయాన అన్న ఇంటిలోనే చోరికి పాల్పడిన తమ్ముడిని 24 గంటల్లోపు చెన్నారావుపేట పోలీసులు నుందితుడిని నుండి 75 గ్రాముల బంగారం, ఆభరణాలు, ఒక లక్ష 40వేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబందించిన వివరాలు ఈస్ట్‌జోన్ డీసీపీ పి.కరుణాకర్ వెల్లడించారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన మండల రవి తండ్రి పేరు లచ్చయ్య(45) రోజు వారి కూలీగా పనిచేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ జల్సాలకు అలవాటుపడ్డాడు. దీంతో నిందితుడికి అప్పులు కూడా అధికంగా చేసేవాడు. ఇటీవల కొద్ది రోజుల క్రితం ఇదే గ్రామంలో నిందితుడి అన్నయ్య మండల సుధాకర్ కుమారుడి వివాహ వేడుకలు నిర్వహించబడ్డాయి. నిందితుడు గత కొద్ది రోజులుగా ఎలాంటి పనులు చేయకుండా కేవలం మద్యం సేవిస్తూ కాలం గడుపుతుండటంతో పాటు నిందితుడికి అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా ఒత్తిళ్లుల అ ధికం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. నిందితుడు ఇటీవల తన అన్న కుమారుడి వివాహం జరుతుండటంతో తన ఇంటిలో ఎక్కువ డబ్బులతో పాటు, బంగారం ఆబరణాలు అధికంగా ఉంటాయని కావున తన అన్న ఇంటిలో నిందితుడు చోరి చేసేందుకు సిద్ధపడ్డాడు. ఇందుకోసం అదును కోసం వేచియుండి 26వ తేది సాయంత్రం నిందితుడు అన్న కుటుంబ సభ్యులందరు వేములవాడ వెళ్లడాన్ని నిందితుడు గమనించాడు. ఇదే అదునుగా భావించిన నిందితుడు అన్న ఇంటి ఉత్తరం ద్వారం తులపులు తొలగించి ఇంటిలో బీరువా తాళలు పగుల గొట్టి బీరువాలోని బంగారం, డబ్బును చోరీ చేసాడు. నిందితుడి అన్న ఇంటి ఉత్తరం ద్వారం తలుపులు తొలగించబడ్డాయని బాదితడికి తల్లికి సమాచారం ఇవ్వడంతో వేములవాడ నుండి వచ్చిన తన ఇంటిలో దొంగలు పడ్డట్లు గురించి బాదితుడు సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోఎలీసులు నెక్కొండ సిఐ



హతిరాం విచారణ చేపట్టారు. విచారణ ఫిర్యాదు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు పిర్యాదుదానుని తమ్ముడిపై పోలీసులకు అనుమానం కలగడంతో పోలీసులకు అందు బాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకొని అన్న ఇంటిలో తమ్ముడే చోరికి పాల్పడినట్లుగా గుర్తించి నిందితుడిపై నిఘా పెట్టి నిందితున్ని అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ధర్నంపేట ఏసీపీ సంపత్‌రావు, నెక్కొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతీరాం, చెన్నారావుపేట ఎస్ఐ టి.మహేందర్, కానిస్టేబుల్ కత్తి సురేష్, సిబ్బందిని ఇస్ట్‌జోన్ డీసీపీ అభినందించారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్

**నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త**



తమ ఆర్టీసీ బస్సులో పోగోట్టుకున్న విలువైన సెల్ ఫోన్‌ను మంగళవారం సెక్యూరిటీ విభాగంకు అప్పజెప్పి నిజాయితీ చాటుకున్నారు. నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్, డ్రైవర్. పూర్తి వివరాల్లోకి వెలితే నర్సంపేట డిపోకి చెందిన ఏపీ28జెడ్5715 నెంబర్ గల పల్లెవెలుగు ఆర్డీనరీ బస్సుతో డ్రైవర్ రంగయ్య, కండక్టర్ సుమీల విధులు నిర్వర్తించారు. ధర్మరావుపేట నుండి నర్సంపేట వైపు వస్తున్న అట్టి బస్సులో ఓ ప్రయాణికురాలు బుధరావుపేటలో ఎక్కి ఖానాపురంలో దిగిపోతూ తను కూర్చున్న సీట్లోనే సెల్ ఫోన్ మరచిపోయింది. ఆ సెల్ ఫోన్‌ను గుర్తించిన కండక్టర్ సుమీల విషయం డ్రైవర్ రంగయ్యకు తెలియజేసింది. అప్పుడే ఆ సెల్‌ఫోన్‌కు సంబంధించిన వారు ఫోన్ చేయగా బుధరావుపేటకు చెందిన చింతపెల్లి వెంకన్న కుటుంబ సభ్యులుగా గుర్తించి అట్టి ఫోన్‌ను డ్రైవర్ రంగయ్య, కండక్టర్ సుమీల సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ బల్గూరి వీరారెడ్డికి అందజేసి తమ నిజాయితీ చాటుకున్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త**



బాల్యం నుండే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని నర్సంపేట ఐటిడిఏ ఏసీడీపీవో విద్య అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా అన్నప్రసన, వంట పోటీలు, చిరుధాన్యాలపై అవగాహన వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో మాట్లాడుతూ ప్రతి తల్లి చిరుధాన్యాల ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. ఎన్నో పోషక విలువలు కలిగి ఉన్నందున ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌నాయక్, సూపర్‌వైజర్ మంజుల, ఏఎన్ఎం ప్రాన్సిస్కో, వీవో అధ్యక్షురాలు వర్దెల్లి స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి రమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేయాలి

**దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఇటీవల వడగండ్ల వానతో పంటలు కోల్పోయి దు:ఖంలో ఉన్నారని ముఖ్యమంత్రి రైతులను ఓదార్చి ఎకరాకు నష్టపరిహారం పదివేలు ప్రకటించారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీటిని అందించి రైతులను ఆదుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఆరె జైపాల్‌రెడ్డి, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, శంకేషి కమలాకర్, నాయకులు గుండెకారి రంగారావు, మొగ్గం మహేందర్, తోటకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యపై విచారణ చేపట్టిన డిసిపి

**ఖానాపురం, మార్చి 28, ప్రభాతవార్త**



మండలంలోని అశోక నగర్‌లో భూసమస్యపై నెలకొన్న సమస్యపై కమీషనర్ కార్యాలయంలో ఫిర్యాదు ఇవ్వగా అట్టి సమస్యపై మంగళవారం ఈస్ట్ జోన్ డీసీపీ పుల్ల కర్ణాకర్ విచారణ చేపట్టారు. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిన్న శ్రీనివాస్ ద్వారా వారసత్వంగా వచ్చిన పొలములో 32 గుంటల పొలాన్ని ఉల్లెంగుల పెద్ద శ్రీనివాస్‌కి తన అవసరాల నిమిత్తం అమ్ముకిని హైదరాబాద్‌కు వెళ్లి జీవిస్తుండగా అట్టి పొలానికి అనుకోని ఉన్న ఉల్లెంగుల చిన్న శ్రీనివాస్ 8 గుంటల పొలాన్ని ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఉల్లెంగుల పెద్ద శ్రీనివాస్ అతని భార్య స్వరూప భూమి ఆక్రమణ చేశారు. అని చిన్న శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపినట్లు ఇట్టి నివేదికను కమీషనర్ కార్యాలయంలో అందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ విచారణలో ఏసీపీ సంపత్‌రావు, సీఐ సూర్యప్రసాద్, నర్సంపేట సీఐ పులి రమేష్, ఖానాపురం ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజిపేట కోచ్ ఫ్యాక్టరీలను నిర్మించాలి

**నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త**

2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆంద్రప్రదేశ్ పునర్‌విభజన చట్టం ప్రకారం మహబూబాబాద్‌లోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాలను స్థాపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి రవీందర్, తక్కళ్లపెల్లి శ్రీనివసరావు డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరుయాత్ర మంగళవారం నర్సంపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం ఈ మూడు సంస్థలను ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ప్రజా పోరుయాత్ర కొనేసాగుతుందని బయ్యారం ఉక్కుఫ్యాక్టరీతో పాటు ఖాజిపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని గిరిజన యూనివర్సిటీ ఏర్పడితే ఈ ప్రాంతంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీణ వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యాసిస్తారన్నారు. యాత్రలో సిపిఐ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మేకల రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు పంజాల రమేష్, మహబూబాబాద్, హన్మకొండ, జనగామ జిల్లాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పశువుల పోషణలో రైతులు మెళకువలు పెంపొందించుకోవాలి

**ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్**

**జిల్లాలో 4,500 లు రాజశ్రీ కోళ్ల పంపిణీ**

**కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా. రాజన్న**

**ములుగు, మార్చి 28, ప్రభాతవార్త :**

రైతులు పశువుల పోషణలో మెళకువలు పెంపొందించుకోవాలని ములుగు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్ అన్నారు. పీవీ నరసింహ రావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కెవికె ఆధ్వర్యంలో మంగళవారం కిసాన్ మేళ నిర్వహించారు. ఈ కిసాన్ మేళకు అడిషనల్ కలెక్టర్‌తో పాటు ముఖ్య అతిథిగా డా. షేక్ మీరా, సంచాలకులు అటారి, పదవ జోన్ హైదరాబాద్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో మొదట అతిథులు జ్యోతి ప్రజ్వన చేసి ప్రారంభించారు. అనంతరం చూడి పశువుల పోషణలో మెళకువలు మరియు స్వచ్ఛమైన పాల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే కరదీపకను విడుదల చేయడం జరిగింది. కిసాన్ మేళలో ముందుగా జాకారం గ్రామంలో పశువైద్య శిభిరంను కెవికె ప్రధాన శాస్త్రవేత్త డా. రాజన్న ప్రారంభించారు. ఇందులో సుమారుగా 51 పశువులకు గర్భకోశ వ్యాధులకు శిక్షణ నిర్వహించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పాడి పరిశ్రమకు చాలా అవకాశాలు ఉన్నాయని రైతులు, శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించాలని మరియు మహిళా రైతులు పెరటి కోళ్ల పెంపకం పైన శ్రద్ధ చేపాలని తెలిపారు. డా. షేక్ మీరా, సంచాలకులు ఆటా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రకృతి వ్యవసాయం మరియు సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులు శ్రద్ధ చూపాలని వారు సూచించారు. కెవికె శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ములుగు జిల్లాలోనే 4,500 రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశామని, దేశవాళి కోళ్ల కన్నా అదనంగా



గుడ్లను ఇస్తాయని అన్నారు. రాజశ్రీ కోళ్లలో అధిక మొత ్తంలో ప్రోటీన్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ మాంసాభివృద్ధి సంచాలకులు డా. బార్ బుద్దే, డా. బసవ రెడ్డి, స్థానిక సర్పంచ్ చంద కుమార స్వామి, శాస్త్రవేత్తలు ఆరుణ, జ్యోతి, సౌమ్య, హన్మంతరావు, పశుసంవర్థక సహాయ సంచాలకులు కరుణాకర్, రవీందర్, వెంకటేష్, స్థానిక పశువైద్యాధికారి శ్రీధర్ రెడ్డి, డా. నరసింహ, డా.నవత ములుగు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా స్వామ్య పరిరక్షణ దీక్ష

**ఏటూర్‌నాగారం, మార్చి 27, ప్రభాతవార్త:**




రాహుల్ గాంధీపై అనర్హత వేటును ఉప సంహరించుకోవాలని ఏటూర్ నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం ,మంగపేట, కన్నాయిగూడెం మండలాల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీపై అనేక తప్పుడు కేసులు పెట్టడంతో పాటు ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి కక్ష చర్యలకు పాల్పడుతుందన్నారు. టిపిసిసి కార్యదర్శి పైడాకుల ఆశోక్, మాజీ టిపిసిసి కార్యదర్శి మల్లాడి రామిరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మీ, మండల అధ్యక్షులు చిట మట రఘు, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా, తాడ్వాయి మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మంగపేట మండల అద్యక్షులు మైల జయరామిరెడ్డి, జాడి రాంబాబు, వావిలాల నర్సింహారావు, ఖలీల్ ఖాన్, ఎంపిటిసీ గుడ్ల శ్రీలత దేవేందర్, కొండగొర్ల పోశయ్య, కట్కూరి రాధిక, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సరికొప్పుల శ్రీనివాస్, సులేమాన్, ముక్కెర లాలయ్య, ఉప సర్పంచ్ కర్ల అరుణ, చేల వినయ్ కుమార్, దేవుళ్ల పల్లి విజయ్ కమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లెజెండ్ అవార్డు గ్రహీత యాక్టర్ రాంబాబు 150

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సినీ రంగ పరిశ్రమ యాక్టర్ రాంబాబు 150కి జాతీయస్థాయి ఉగాది లెజెండ్ అవార్డు 2023ను క్రాంతిజ్యోతి మహిళ సాధికారిత స్వచ్ఛంద సేవ సంస్థ, కళాజ్యోతి వెల్ఫేర్ సొసైటీ హోమ్ ఫర్ గర్ల్స్, చైల్డ్ ఆధ్వర్యంలో మంగళవారం పరకాల పద్మశాలి భవన్‌లో క్రాంతి జ్యోతి గ్రూప్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రజిని, రుద్రమ్మ ప్రముఖుల చేతుల మీదుగా లెజెండ్ అవార్డును అందజేశారు. ములుగు జిల్లాలోని మారుమూల ఏజెన్సీ గ్రామీణ ప్రాంతం నుడి సినీ పరిశ్రమలో ఉత్తమ యాక్టర్‌గా రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతూ జాతీయ స్థాయి ఉగాది లెజెండ్ అవార్డు 2023 అందుకోవడం పట్ల ఏజెన్సీ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యాక్టర్ రాంబాబు 150కి అభినందనలు తెలుపుతున్నారు. రాంబాబు మాట్లాడుతూ.. తన భార్య లావణ్య సపోర్టు, ప్రోత్సాహం నేనెప్పటికి మరువలేనని తెలిపారు. నాకు అవకాశం ఇచ్చిన సినీ పెద్దలందరికీ నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## సిపిఆర్ అండ్ ఏఈడీ శిక్షణ

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుండెపోటు వచ్చినప్పుడు ఎలా గుర్తించడం, అంబులెన్స్ వచ్చేంతవరకు చేయాల్సిన ముఖ్యమైన ప్రాణ రక్షిత క్రియపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్పృహ తప్పి పడిపోయిన వారిలో గుండెపోటుకి గురైన వారిని గుర్తించడం ఎలా..? ఒకవేళ వారు గుండెపోటు వచ్చి పడిపోయినట్లయితే నాడీ లేకపోయినట్లయితే రక్త సరఫరా నిలిచిపోతుంది. ఈ కార్యక్రమంలో మంగపేట మండల రెవెన్యూ అధికారి ఏంపల్లి శ్రీనివాస్, ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా సిబ్బంది, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ యమునా వారి వైద్య సిబ్బంది, బ్రహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ రాజ్ సిబ్బంది, తదితర డిపార్ట్మెంట్ల నుండి సిబ్బంది శిక్షణ పొందారు.✓ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ప్రాణాలతో బయటపడే విధంగా కాపాడవచ్చు అని అందరూ గ్రహించారు.

# వైద్యులు రెగ్యులర్‌గా విధులకు హాజరు కావాలి

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

ములుగు జిల్లా ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్, ములుగు డిఎంహెచ్ఓ అప్పయ్య సామాజిక వైద్యశాలను ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిర్మించిన మాతా శిశు ఆరోగ్య భవనంలో డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. పరికరాల లభ్యత, సిబ్బంది లభ్యత, చిక్సిత పొందుతున్న రోగులు మొదలైనవాటిపై ఆరా తీశారు. డయాలసిస్ రోగులతో స్థానికత, చికిత్స మెరుగుదల మొదలైన వాటిపై సంభాషించారు.



ఎంసిహెచ్ భవనం మొదలైన వాటిలో తగినంత పరికారలు, సిబ్బందితో ఇతర యూనిట్ల స్థాపనపై సూపరింటెండెంట్‌తో విచారించారు. వార్డులను తనిఖీ చేసి, వారి ప్రాంతం, వైద్యులు అందించే ఆర్యోగ సేవలు మొదలైన వాటిపై రోగులతో సంభాషించారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. మానవతా ప్రాతిపదికన రోగులందరికీ మెరుగైన చికిత్స అందించడం మన బాధ్యత పారా మెడికల్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఎక్స్-రే ఆపరేటర్ల పనితీరుపై సమీక్షించారు. సక్రమంగా హాజరయ్యే విధులపై ఆరా తీశారు. పగలు, రాత్రి సర్వీస్‌ల వారీగా డ్యూటీలను డ్రాఫ్ట్ చేయాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. అనంతరం గురుకుల బాలికల కళాశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం.సురేష్‌కుమార్, సూప్ ప్రవీణ్‌చందర్ శిశు వైద్యుడు, మధురిమ గైనకాలజిస్ట్, దిలీప్ అనస్తాసియా, పృద్విరాజ్ జనరల్ మెడిసిన్, అనిల్ జనరల్ డ్యూటీ తదితరులు పాల్గొన్నారు.

## 31న ములుగులో ఎన్‌హెచ్‌ఆర్సీ సమావేశం

**ములుగు, మార్చి 28, ప్రభాతవార్త :**

జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా స్థాయి సమావేశం ఈ నెల 31న ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల భవనంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఫాల్తియా రాజశేఖర్ నాయక్ తెలిపారు. ఈ సమావేశంలో పూర్తి స్థాయి జిల్లా కమిటీతో పాటు అన్ని మండల కమిటీల నియామకాలను ఈ సమావేశంలో పూర్తి స్థాయి జిల్లా కమిటీతో పాటు అన్ని మండల కమిటీల నియామకం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జీలు, రాష్ట్ర నాయకులు రాజు, పోలోజు రామ్మూర్తి ల ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ లక్కాకుల రమేష్, రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు. జిల్లాలోని ఎన్‌హెచ్‌ఆర్సీ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని రాజశేఖర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మనోహర్, శనిగరపు ప్రవీణ్, హట్య నాయక్, రోహిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం, పీఎం లకు విద్యార్థుల పోస్టు కార్డులు



**ములుగు, మార్చి 28, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతు లకు చెందిన 20 మంది విద్యార్థులు సిఎం, పీఎం లకు మంగళవారం పోస్ట్ కార్డు రాసే కార్యక్రమం నిర్వహించారు. 4వ తరగతి తెలుగులో ఉన్న మాటల ప్రయాణం, పాఠం ద్వారా పోస్ట్ ఆఫీస్ గురించి, పోస్ట్ కార్డు, ఉత్తరాలు ఎవరు ఎవరికి ఎలా రాయాలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ లు విద్యార్థులకు సూచించారు. ఈ ఉత్తరాలలో ప్లాస్టిక్ నిషేధం,పంటల దిగుబడి, విషపూరిత రసాయనాలు, ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు మీడియంలోనే బోధన ఉండాలని, ఇంగ్లీషు మీడియం అంటే అర్ధం కావడం లేదని పోస్టుకార్డుల్లో విద్యార్థులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యకు సిఎం కృషి

**వేల కోట్ల రూపాయలతో మన ఊరు-మన బడి**

**ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు**

**10వ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి**

**వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్**

**వెంకటాపూర్, మార్చి 28, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సిఎం కేసిఆర్ కార్పోరేట్ స్థాయి విద్యకు కృషి చేస్తున్నారని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్ అన్నారు. వెంకటాపూర్ ఎమ్మార్సీలో ఎంఈఓ సామల శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం ఏకరూప దుస్తులు పంపణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భరంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు మంచి బోధన చేసేందుకు సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫాం, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందజేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని అన్నారు. మన ఊరు-మన బడి ప్రోగ్రాంలో వేల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నారని ఆమె వివరించారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఫలితాలను సాధించాలని, జిల్లాలోనే వెంకటాపూర్ మండలం మొదటి స్థానంలో ఉండాలని ఎంపీపీ కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకొని శక్తి సామార్థ్యాలను పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ల రామాచారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం జనగాం బాబురావు, ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, కోకిల శ్రీరంగం, రఘుపతి రావు, పద్మాకర్ రెడ్డి, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, సిఆర్‌పిలు కుమార్ పాడియా, దేవేందర్, రామాంజపూర్ వార్డు సభ్యులు బామిండ్ల పల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌ను బాగు చేస్తున్నారు

## ఆ తర్వాత పట్టించుకుంటారా !?

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్న గూడూరు బస్టాండ్‌కు ఎట్టకేలకు బాగుపడే రోజులొచ్చాయి. మొన్నటి వరకు బస్సులు కూడా లోనికి వెళ్లలేని పరిస్థితిలో ఉండిపోయిన బస్టాండ్ ప్రాంగణం వినియోగంపై ఆర్టీసి వారు ధృష్టి సారించారు. పరసర ప్రాంతాల దుకాణదారులు వేసే చెత్తా చెదారంతో, ముక్కుపుటలు అదిరిపోయే దుర్గంధంతో ఉన్న బస్టాండ్ ప్రాంగణం ఈ పనులతోనైనా పరిశుభ్రంగా ఉంచే పరిస్థితి ఏర్పడుతుందనే ఆశాభావాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సుమారు నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం తెలుగు ప్రయాణ ప్రాంగణాల పేరిట రాష్ట్రంలోని పలు చోట్ల బస్టాండ్‌ల నిర్మాణం చేపట్టగా గూడూరులో కూడా ఒకటి నిర్మించారు. అప్పట్లో ఊరి చివరగా ఉన్నట్టున్న బస్టాండ్ పట్టణ విస్తృతి పెరిగి బస్టాండ్ ప్రాంతం పట్టణ నడిబొడ్డుగా మారిపోయింది. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ బస్టాండ్ ప్రాంగణం ఈ మధ్య కాలంలో ప్రాధాన్యతను కూడా సంతరించుకుంది. అయితే బస్టాండ్ నిర్మించిన కొన్నేళ్ల తర్వాత ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న రోజుల్లోనే ఇది క్రమంగా నిరాదరణకు గురవతు వస్తోంది. పట్టింపులేని పరిస్థితికి తగ్గట్టుగా క్రమంగా ప్రాంగణంతో పాటు భవనం కూడా శిథిలమవుతూ రాగా బస్సులు లోనికి రాకుండా బందయ్యాయి. దీంతో



ప్రయాణీకులు కూడా బస్టాండ్ ప్రాంగణానికి దూరమయ్యారు. ఎండల్లో వానల్లో రోడ్డుపైనే ప్రయాణీకులు బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడగా అది యేళ్లతరబడిగా అలవాటుగా మారిపోయింది. మొత్తానికి ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా నుండి వచ్చిన ఒత్తిళ్ల మేరకు గత నేల రోజులుగా బస్సులు బస్టాండ్‌లోకే వెళ్లే విధంగా ఆర్టీసి అధికారులు చర్యలు చేపట్టారు. ఇక్కడ ఓ ఉద్యోగిని కేటాయించి బస్సులను బస్టాండ్‌లోకి మళ్లించే పనిని అప్పగించారు. దీంతో ఒకటి రెండు మినహా దాదాపు అన్ని బస్సులను బస్టాండ్‌లోకి మళ్లిస్తున్నారు. నాలుగేళ్లక్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ఇక్కడ నూతనంగా భాధ్యతలు చేపట్టిన సర్పంచ్ తన లొలి అభివృద్ధి పనుల జాబితాలో బస్టాండ్‌ను కూడా చేర్చుకొని లక్షలాది రుపాయలు వెచ్చించి మరమ్మతుల పనులు చేపట్టారు. అప్పటిదాకా పనికి రాకుండా ఉన్న బస్టాండ్ రూపురేఖలను మార్చారు. దీనిని ఉపయోగంలోకి తేవాలని ఆర్టీసి అధికారులపై ఒత్తిడి తెచ్చినా పట్టించుకోని పరిస్థితిల్లో బస్టాండ్ ఉపయోగం ఎక్కడ వేసిన గొంగళి...లాగే ఉండిపోయింది. కాగా ఇటీవల ఈ బస్టాండ్‌లోకి బస్సులను మళ్లిస్తున్న తరుణంలో మరమ్మతుల పనులను కూడా ఆర్టీసి చేపట్టింది. బస్టాండ్ చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మాణంతో పాటు మైదానం, భవనం మరమ్మతులు చేపించే దిశగా చర్యలు చేపట్టింది. వారం రోజులుగా ఆ పనులు ప్రారంభమయ్యాయి. సంబంధిత కాంట్రాక్టర్ తొలుత ప్రాంగణంలో బోర్‌వెల్ వేయించి మిగిలిన పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మరమ్మతుల పనులకు రూ.15.27 లక్షలు మంజూరైనట్లు నర్సంపేట డిపోమేనేజర్ విజయమాధురి తెలిపారు. అయితే బస్టాండ్ బాగుపడిన తర్వాత దాని సక్రమ నిర్వహణ గురించి మళ్లీ ఆర్టీసి వారు పట్టించుకుంటారా అనే అనుమానాన్ని మండల వాసులు వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతుల అనంతరం దానిని పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకురావడమే కాకుండా ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా ఆర్టీసి అధికారులు చర్యలు చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రాంగణంలో చెత్తాచెదారం ఇష్టారాజ్యంగా పడేయకుండా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకొని పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# నా బలం బలగం అంతా ప్రజలే

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*



వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్‌లోని 2 కోట్ల 96 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ సురేష్‌కుమార్ జోషితో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ జడ్పిటిసి చైర్మన్ సమ్మారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ మంత్రి కేటిఆర్ ఆశీస్సులతో తూర్పు నియోజకవర్గాన్ని కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్నామని ఎటుచూసినా బ్రహ్మాండమైన రోడ్లు, విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అలాగే 1100 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ నిర్మాణం జరుగుతుందని నిన్ననే మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించడం జరిగిందని ఇప్పటికి పది అంతస్తుల పూర్తి అయ్యిందని డిసెంబర్‌లోపు హాస్పిటల్‌ని అందుబాటులోకి తీసుకోస్తామన్నారు. నిరుపేదలైన పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయంగా నియోజకవర్గంలోని 7 గురుకులాలు, రెండు డిగ్రీ కళాశాలలు తీసుకొచ్చి పేద బిడ్డలు ఉన్నత విద్యకు తోడ్పాటును అందిస్తున్నామని నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను నాటి పాలకులు మరిచారని నేడు తాను ఎమ్మెల్యే అయ్యాక అన్నీ రోడ్లను గొప్పగా మార్చమాన్నరు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో 65 ఏండ్లు ఇతర పాలకులు పరిపాలించిన రాష్ట్ర పరిస్థితులు మారలేదని కేవలం 8 ఏండ్లు ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచారని ప్రతి డివిజన్లో ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నిధులను కేటాయించి తూర్పు నియోజకవర్గాన్ని ఓ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్లు,, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ పరిధిలో పరీక్ష ఫీజులను తక్షణమే తగ్గించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :*

పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కేయూ ఎగ్జామినేషన్ కంట్రోలర్ ఆచార్య పి.మల్లారెడ్డికి కేయూ పరిధిలో బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు నిర్దేశించిన పరీక్ష ఫీసులను తక్షణమే తగ్గించాలని వినతిపత్రం అందచేశారు. కేయూపరిధిలో ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో ఆర్థిక ఇతర కారణాల చేత వేలాదిమంది విద్యార్థులు తమ డిగ్రీ, పీజీ విద్యను మధ్యలోనే వదిలేశారని, యూనివర్శిటి పరిధిలో డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసుకున్న ఇయర్, సెమిస్టర్ వైజ్ విద్యార్థుల బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు మళ్లీ పరీక్ష నిర్వహించే యూనివర్శిటీ అధికారుల ఆలోచన ఎంతోమంది విద్యార్థులకు న్యాయం చేసేదిగా, భవిష్యత్‌ను ఇచ్చేదిగా భావిస్తున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ విద్యార్థులుపరీక్షలు రాసుకునేందుకు ఇయర్‌రెన్యువల్ పర్మీషన్ ఫీజు ఒక్కో సబ్జెక్టుకు పరీక్ష ఫీజను అధికంగా నిర్ణయించడం చాలా అన్యాయం అని యూనివర్శిటీ నిర్దేశించిన ఈ ఫీజులను గ్రామీణప్రాంత పేద ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం, మైనార్టీ వర్గీల విద్యార్థులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. తక్షణమే సంబంధిత యూనివర్శిటీ అధికారులు స్పందించి అన్ని యూజీ, పీజీ నాన్ ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించిన ఫీజులను తగ్గించాలన్నారు. 2023 మార్చి 9న కేయూ అధికారులు తీసుకవచ్చిన జీవో నంబర్ 568/బీసీ/కెయు/2023జీవోను రద్దుచేసి గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆర్థిక స్థితిగతులను అర్థం చేసుకుని విద్యార్థులు ఫీజులు చెల్లించే విధంగా మరో జీవోను తీసుకరావాలని కోరారు. లేనియెడల పెద్దఎత్తున ఉద్యమిస్తామని యూనివర్శిటీ అధికారులను వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, బీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు సాల్మన్, పీడీఎస్‌యు కేయూ నాయకులు రమేష్,కాశీనాథ్, శ్రీకాంత్, భాస్కర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేయూ వార్షిక బడ్జెట్ రూ. 389.53కోట్లు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ 2023-24ఆర్థిక సంవత్సరానికి రూ.389.53కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించింది. ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన సెనెట్ హాల్‌లోజరిగిన 38వ అకాడమిక్ సెనెట్ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఏడాదిపాటు ఉద్యోగుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, పదవి విరమణ భత్యాలు, ఇతర ఖర్చులకు రూ.209.03కోట్లు, అభివృద్ధి పనులకు రూ.16కోట్లు, ఇతర అకాడమిక్, పరీక్షలు, విద్యార్థి వసతులు, ఇతరుల కోసం రూ.164.50కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లోరాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయ అంతర్గత వనరుల ద్వారా రూ.370.75కోట్ల రాబడి వస్తుందని అంచనా వేశారు. ఖర్చులు, రాబడి వేర్వేరుగా ఎనిమిది అంశాలలో చూపించారు. అదేసమయంలో రూపాయలు 15.47కోట్ల లోటు ఉంటుందని తెలిపారు. వీటిలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి బ్లాక్ గ్రాంట్ రూపంలో 127.50కోట్లు, యుజీఎసీ పీఆర్‌సీ ఎరియర్స్ నిమిత్తం 32.81కోట్లు, అంతర్గత నిధుల నుంచి ముఖ్యంగా పరీక్షల విభాగం, అకాడమిక్ ఫీజులు 65.62కోట్లు ఉండగా ఇతర వనరుల నుంచి 144.82కోట్ల అంచనా వేశారు. ఈసందర్భంగా వైస్‌ఛాన్సలర్ తన నివేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ నుంచి నూతనంగా రెండు బాలికల హాస్టళ్ల నిర్మాణానికి రూ.20కోట్లు మంజూరైనట్లు, పోతన హాస్టల్‌ను బాలికల కోసం మార్చినట్లు పీవి విజ్ఞాన కేంద్రం ద్వారా నిపుణులచే విస్తృత ఉపన్యాసాలు నూతన జాతీయ విద్యావిధానంపై జరిపినట్లు, 388మంది ప్రాంగణ నియామకాలు సాధించినట్లు, మియావాకి ప్రాజక్టుకింద ఐదు




ఎకరాలలో ప్లాంటేషన్ చేఇనట్లు, పరిపాలన భవనంలో రెండవ అంతస్తు నిర్మాణం పూర్తిదశలో ఉందని, కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాలలో రూ.1.10కోట్లతో అభివృద్ధి పనులుజరిపినట్లు తెలిపారు. దూరవిద్యాకేంద్రం డిజిటల్ స్టూడియో ను వాడుకానికి తీసుకుని వస్తున్నట్లు, ఈ ఆఫీసు పనులు ప్రారంభం చేస్తున్నట్టు టీఎస్‌జీఇఎన్‌సీవో నుంచి రూ.1కోటి నిధుతో అంతర్గత రోడ్లను వెడల్పు చేస్తున్నట్లు, ఉద్యోగుల పీఆర్‌సీ కోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. జూన్‌నెలలో ఐడియా రజితోత్సవాలు, డిసెంబర్‌లో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహిస్తామన్నారు. వేల్స్ యూనివర్శిటీ ఒప్పందంలో భాగంగా జూన్ నెలలో అంతర్జాతీయ సమావేశం విశ్వవిద్యాలయంలో వేల్స్ యూనివర్శిటీలలో నిర్వహిస్తున్నట్లుతెలిపారు. అలాగే దినసరి వేతన ఉద్యోగుల వేతనాల పెంపుకు ప్రయత్నం చేస్తున్నట్లు, ప్రహరీగోడ నూతన హాస్టల్‌లో రోడ్‌వెడల్పుకు కృషిచేస్తానని అన్నారు. మన సైన్స్ విభాగ పరిశోధనలు అంతర్జాతీయ పరిశోధనలకు ఏమాత్రం తీసపోవు అని తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలంగాణలోనే ప్రత్యేకం అని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ న్యాక్‌కు సిద్దం కావాలని ఎన్‌ఆర్‌ఐల నుంచి కూడా నిధులు సేకరించాలని విశ్వవిద్యాలయంలో మంచి పరిశోధన జరుగుతుందని నియామకాలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మాజీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య విద్యావతి, ఆచార్య లింగమూర్తి, పాలకమండలి సభ్యులు డా.గుండాల మదన్‌కుమార్, డా.బి.చంద్రమౌళి, డా.సీతారాం, ఆచార్య టి.మనోహర్, ఆచార్య మల్లారెడ్డి, ప్రముఖ విశ్రాంత ఇంజనీర్ పోకల చందర్, ఆచార్య జి.షమిత, డా.అంపశయ్య నవీన్ మాట్లాడారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు డా.నాగేంద్రబాబు, వి.రాజిరెడ్డి, డా.సుమతి, ఉమామహేశ్వరి, డీన్‌లు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు, ఆచార్య కె.రాజిరెడ్డి, ఆచార్య వై.నరసింహారెడ్డి, ఆచార్యవిజయలక్ష్మి, ఆచార్య కె.విజయబాబు, సెనెట్ సభ్యులు మాణిక్యం, జగదీష్, వివిద కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధికారులు, కె.శ్రీలత, ఎం.భాస్కర్, రాజనీకర్, అకాడమిక్ విభాగ సిబ్బంది, సహాయ రిజిస్ట్రార్ డా.కోలా శంకర్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా వాక్ ఫౌండేషన్

**చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువాలి**
**లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాలి**
**ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా.వన్నాల వెంకట రమణ**




వరంగల్ ప్రభాతవార్త మార్చి 28: పదవ తరగతి పరీక్షలను ఎదురుకునే సమయంలో భయంతో కాకుండా ఆత్మస్థైర్యంతో ఇష్టంతో చదవాలని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డా.వన్నాల వెంకట రమణ అన్నారు. పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వన్నాల అరవింద్ ఆదేశాల మేరకు పరీక్షా సామాగ్రిని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాశిబుగ్గ నరుంద్ర నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో డా.వన్నాల వెంకట రమణ ఆద్వర్యంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధ్యార్థి దశలోనే ఉన్నత మైన ఆలోచనలతో లక్ష్యాలను నిర్ణయించుకోవాలని అన్నారు. అందుకు తగ్గట్టుగా తల్లిదండ్రులు గురువులు సామాజిక మాధ్యమాల్లో శోదించి గమ్యాల వైపు అడుగులు వేయాలని అన్నారు. మనిషికి జీవితంలో గౌరవాన్ని ఇచ్చేది ఉన్నత విధ్య మంచి ఉధ్యోగం మాత్రమేనని అందుకు ఉదాహరణ మాలాంటి వైద్యులు ఇతర ప్రభుత్వ ఉధ్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సముద్రాల పరమేశ్వర్, కోమాకుల నాగరాజు, అపురూప సాయి, కోట సతీష్, సుతారి గోపి, హిందూ కట్టర్ సతీష్, కొడారి రవి, కారంపూడి ఉమేశ్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలి

**ఎంఎస్‌పి హన్మకొండ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్**



హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 28: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి హన్మకొండ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంఎస్‌పి జిల్లా నాయకులు రాజారపు భిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చేయకుండా మద్దతు ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధోబూచు లాడుతున్నాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుకుంటే రాజకీయంగా సమాధి చేయాల్సి వస్తుందని దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎస్సీలకు న్యాయమైన వర్గీకరణ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో నిమ్మకు నీరెత్తకుండా వ్యవహరిస్తుందని అదికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు అవుతున్నా కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే రానున్న రోజుల్లో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని బిజెపి నాయకలు రాష్ట్రంలో ఎలా తిరుగుతారో చూస్తామని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 31న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి మాదిగలు అదిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గా ప్రసాద్, ఎంఆర్‌పిఎస్ మాజీ మండల అధ్యక్షులు అంబాల సమ్మయ్య, ఎంఎస్‌పి మండల అధికార ప్రతినిధి నగిల్ల భిక్షపతి, బోడ సాంబయ్య, చిలుక రాజు, ఎంఎస్‌పి టౌన్ అధ్యక్షులు మండల నాయకులు రామంచ ప్రభాకర్, రామంచ కిషన్, గిన్నారపు వినయ్, చిట్యాల సదానందం, గిన్నారపు కుమార్, యాటకాయల శంకర్, రేణుకుంట్ల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు గురౌతున్న గౌడన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

**గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు**

ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 28:



తాడి చెట్లను నమ్ముకుని జీవనం సాగిస్తున్న గౌడ కులస్తులు తాటి చెట్లపై నుంచి ప్రమాదావాశాత్తు జారి పడి మృతి చెందిన వారికి గాయలకు గురైన వారిని ప్రభుత్వం ఆధుకోవాలని గౌడ సంఘం అఫీషియల్ అండ్ ప్రొఫేషనల్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి చెందిని గొడిశాల కుమార్ గౌడ్ శుక్రవారం తాడిచెట్టు పైనుండి జారి పడి గాయల పాలయ్యాడని తెలుసుకుని మంగళవారం చిర్ర రాజు సంఘ సభ్యులతో కలిసి పరమార్శించాడు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తాడి చెట్లపై నుండి పడి మృత్యువాత, గాయాల పాలవుతున్నా వారి సంఖ్య రోజు రోజుకు పెరిగి పోతుందని అన్నారు. గీత కార్మికులకు తాడి చెట్లు ఎక్కడానికి ప్రభుత్వం యంత్రాలను అందించాలని గాయపడ్డ ప్రతి కార్మికునికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేసియా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు తాళ్లపెల్లి రమేశ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరి శ్రీపతి గోపి గౌడ్, మండల నాయకులు గొడిశాల వినయ్ గౌడ్, మండల గౌడ సంఘం డైరెక్టర్ గొడిశాల నరేశ్ గౌడ్, గొడిశాల విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో పెంచే మొక్కల వివరాలు ప్లెక్షీపై పెట్టాలి

**కమలాపూర్ ఎంపిడివో జి.పల్లవి**

కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 28:



కమలాపూర్ మండలం గ్రామాల్లోని నర్సరీల్లో పెంచే మొక్కల వివరాలను ప్లెక్షీలపై భద్రపరచాలని కమలాపూర్ ఎంపిడివో జి.పల్లవి అన్నారు. మంగళవారం భీంపల్లి గ్రామంలోని నర్సరీని సంధర్శించిన భాగంలో ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు ఎప్పటికప్పుడే నర్సరీలను పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి గ్రామంలోని నర్సరీలో ఉన్న ప్రతి బ్యాగులో విత్తనాలు, నారు కటింగ్ పెట్లాలని, ప్రతి నర్సరీ ప్రాంగణంలో పెంచబడుతున్న మొక్కల వివరాలు తప్పని సరిగా ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. నర్సరీలో పెంచే మొక్కలు ఆయా గ్రామలకు తగ్గట్టుగా ప్రణాలికలు సిద్ధం చేయాలని మునుగ, టేకు, పాపాయ, పండ్ల మొక్కలను పెంచాలని రైతుల సూచనలు సలహాలు స్వీకరించాలని అన్నారు. రానున్న ఎండాకాలంలో మొక్కలకు నీరును పద్ధతి ప్రకారం అందించాలని అనివార్య కారణాల వలన మొక్కలు చనిపోతే వెంటనే ప్రైమరీ బెడ్స్‌లల్లో విత్తనాలు వేసి నారు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని ఉన్నత అదికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీంపల్లి గ్రామ సర్పంచ్ జవ్వాజి పద్మ కుమారస్వామి, పంచాయితి కార్యదర్శి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## కెటిఆర్‌కు బుర్ర పనిచేయడంలేదని అనగలను కాని నేను అనను

**జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్**

వరంగల్ ప్రభాతవార్త మార్చి 28:



తెలంగాణ రాష్ట్ర మంత్రి కెటిఆర్ నరేంద్ర మోడీ బ్రోకర్ అని అనలేనా అని అంటూనే నాకు సంస్కారం అడ్డుపడుతుందని ప్రస్థావించిన మాటలపై వరంగల్ జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్ తీవ్రంగా ఖండించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కెటిఆర్ చెల్లెలు ఎమ్మెల్సీ కవితను ఈడి అధికారులు విచారణ చేసిన క్రమంలో కెటిఆర్‌కు బుర్ర పని చేస్తలేదని నేను అనగలను కానీ నేను అనలేను అని నాకు ఓ సంస్కారం ఉందని హెద్దేవ చేశారు. దేశ ప్రధానిపై చేసిన ఆరోపనలు అనుచిత వ్యాక్యలు వెనక్కి తీపుకోని క్షమాపన చెప్పాలని లేకుంటే తీవ్ర పరిమాణాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రానున్న రోజల్లో కల్వకుంట్ల ఫామిలీ అండ్ కో కు రాష్ట్రంలో రోజులు దగ్గర పడ్డాయని అందుకే సహనం కోల్పోయి మూర్ఖుల్లో వ్యవహరిస్తున్నారని అన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 12వ డివిజన్‌లో జరుగుతున్న అంతర్గత సీసీ రోడ్ల పనులను స్థానిక కార్పొరేటర్ కావటి కవిత రాజుయాదవ్‌తో కలిసి మంగళవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వయంగా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ బాలిన సురేష్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, ఆర్టీఏ మెంబర్ మనోహర్, యూత్ నాయకులు, రాజుపటేల్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత యుగాది క్యాలెండర్ల పంపిణి

చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత తెలుగు యుగాది సంవత్సర క్యాలెండర్లను మంగళవారం పంపిణి చేశారు. ఈ మేరకు ఆచార్యప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో ఏర్పాటు చేసిన శుభకృత్ నామ తెలుగు యుగాది క్యాలెండర్లను స్థానిక సిద్ధార్థ గురుకులంలో కరస్పాండెంట్ దంపతులు కంది విజయ గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంత హిందు జ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు ఓంప్రకాష్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకొని భగవద్గీతలో ఉన్నటువంటి పలు జ్ఞాన విషయాలను పాటించాలన్నారు. ఎంతో మందికి మార్గదర్శకంగా ఉన్న ఈ క్యాలెండర్‌ను ప్రతి ఇంట్లో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, విక్రమాచారి, సుధాకర్, కిరణ్, చారి, కట్టయ్య, వీరాచారి, పద్మ, నిర్మళ, శశిరేఖ తదితరులు ఉన్నారు.

# దేశమంతా కాంగ్రెస్ వైపు చూస్తోంది..

- కుట్రతోనే రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు
-రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్
-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర




స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి28 ప్రభాతవార్త :
రాహుల్‌గాంధీకి భయపడిన మోడీ కుట్రపూరితంగానే ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచే యడం జరిగిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆరోపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలమేరకు స్థానిక బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహ వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. మంగళవారం చేపట్టిన ఈ దీక్షా కార్యక్రమంలో ఇందిర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రతో దేశమంతా రాహుల వైపు చూస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. పార్లమెంట్ లో రాహుల్‌గాంధీని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేక రాహుల్‌గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మోడీ అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. ఎలాగైనా లోక్‌సభ నుంచి బయటకు పంపాలన్న కుట్రలో భాగంగానే సభ్యత్వం రద్దుచేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత పాలన కొనసాగుతుందని, లిక్కర్‌స్కామ్‌లో కేసీఆర్ బిడ్డ, రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంలో కేసీఆర్ దొందు దొందే అని అన్నారు. గతంలో రైతులకు రుణమాఫీ చేయడంలో విద్యార్థుల ఉన్నత చదువులకోసం ఫీజురి యంబర్స్ మెంట్ ఇవ్వడంలో, పేదలకు ఇండ్లు కట్టించడంలో కాంగ్రెస్‌పార్టీకి ఘనమైన చరిత్ర ఉందన్నారు. కేసీఆర్, మోడీ మాయమాటలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రెండుపార్టీలకు ప్రజలు గుణపాఠం నేర్పడం ఖాయమన్నారు. అనంతరం కార్యకర్తలు ఇచ్చిన నిమ్మరసం తీసుకుని దీక్షను విరమించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు లింగాజీ, మండల నాయకులు, మార్క శ్రీనివాస్, కొరుకొప్పుల మహేందర్, సింగపురం నాగయ్య, యూత్ నాయకులు ఐలపాక శ్రీని వాస్, సంత్, మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

# చిరుధాన్య ఆహారాలపై వర్క్‌షాప్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్య ఆహారాలపై మహిళా స్వయంసహాయక సంఘాలతో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందని జిల్లా శిశుసంక్షేమ అధికారిని జయంతి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ లోపం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 20నుంచి ఏప్రిల్ 3వ తేదీవరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకోసం మిల్లిటలన్స్, సామలు, కొర్రలు, అరికెలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కుసుమలు, అండుకొర్రలు, ఉదలు తదితర పోషకాలు అధికంగా కలిగిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుందని పోషక విలువలు కలిగిన చిరుధాన్యాల్లో ఎక్కువ శాతం విటమిన్స్ బి12, బి17,బి6 పీచుపదార్థాలు కలిగి ఉంటాయన్నారు. ప్రతీ ఒక్కరు ఈ ఆహారాలపై దృష్టిపెట్టాలన్నారు. గ్రామాలలో ప్రతీ ఒక్కరుఇలాంటి చిరుధాన్య ఆహారాలు తినెలా మహిళా స్వయం సహాయక సంఘాలుకృషి చేయాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రమ మాట్లాడుతూ గర్భిణీలు ప్రతీ ఒక్కరు హెల్త్‌కార్డు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోషణ పక్షంపై స్వయం సహాయక సంఘాలతో అందరితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో నూరుద్దీన్, ఏపీఎం జ్యోతి, జనగామ ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్ పూర్ణిమ, పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ రాజశేఖర్, లక్ష్మీనారాయణ, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్థికలావాదేవీలో మహిళను హత్యచేసిన నిందితుడి అరెస్ట్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ
జనగామ పట్టణంలో ఈనెల 25న జరిగినమహిళ హత్యకేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా మంగళవారం సర్కిల్ కార్యాలయంలో మీడియా ముందు ఏసీపీ దేవేందర్‌రెడ్డి సమక్షంలో వివరాలు వెల్లడించారు. ఈసంద ర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ జనగామకు చెందిన మాలోతు విజయ(38)కు నర్మెట మండల బొమ్మకూరుకు చెందిన మాలోతు తిరుపతి కొన్నేళ్ల కింద పెళ్లయిందని, వీరికి ముగ్గురు సంతానం తరువాత భార్య భర్తల మధ్య గొడవలు రావడంతో ఆమె విడిపోయి జనగామలోని గుండ్లగడ్డలో పిల్లలతో కలిసి ఉంటుందన్నారు. ఈక్రమంలో బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో ఫంక్షన్‌హాల్‌లో కూలీ పనిచేస్తున్న క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బొమ్మనపల్లి గ్రామానికిచెందిన మాలోత్ మోహన్‌తో పరిచయం అయి సన్నిహితంగా ఉంటూ సహజీవనం చేస్తు జనగామలో అద్దె ఇంట్లో ఉంటున్నారని, హైదరాబాద్‌లో పని ఉన్నప్పుడు వెళ్లి వచ్చేవాడని, ఈమధ్యలో వారిద్దరి మధ్య ఆర్థిక లావాదేవాల విషయమై తగాదా పడ్డారని, వారం క్రితం మోహన్ వియతో గొడవపడి జనగామ నుంచి వెళ్లిపోయాడని, తిరిగి ఈనెల 25న రాత్రి విజయ ఇంటికి వచ్చి గొడవపడి మోహన్ విజయ తలపై రోకలిబండతో కొట్టగా తలపగిలి పడిపోగా మృతురాలుకు చెందిన కొడుకు, అతనిస్నేహితులు జనగామ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారన్నారు. ఈవిషయమై మాలోత్ వెంకట్‌నాయక్ ఫిర్యాదు చేయగా మంగళవారం పోలీసులకు అందిన సమాచారంమేరకు నిందితుడు మాలోతు మోహన్‌రావును ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ వద్ద పట్టుకుని అదుపులోకి తీసుకుని రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా హత్యకేసును చేధించిన ఎస్‌ఐలు రఘుపతి, శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కె. అనిల్‌కుమార్, వి. కిరణ్‌కుమార్, ఎన్. సాగర్ ఏసీపీ అభినందించారు.

## జనగామ వార్త

# చిరుధాన్యాలతో రక్తహీనత తగ్గించవచ్చు



జఫర్‌గడ్, మార్చి28 ప్రభాతవార్త :
చిరుధాన్యాలతో రక్తహీనతను తగ్గించవచ్చునని వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని కూనూరు సెక్టార్‌లో గల ఉప్పుగల్లు గ్రామంలో పోషణ పక్షం ఈనెల 20నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరగవలసిన పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఎంపీపీ సీడీపీవో ఫ్లోరెన్స్ మాట్లాడుతూ చిరుధాన్యాలు తినడం వలన కలిగే లాభాల గురించి స్త్రీలలో రక్తహీనతను నివారించడంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని వడ్డేగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకపక్షం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదెపాక సువర్ణ, అయోధ్య, సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు ఆశ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం అందించిన ఎమ్మెల్యే



రఘునాథపల్లి, మార్చి28 ప్రభాతవార్త :
రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కుల ప్రభాకర్ తల్లి భాస్కుల శాంతమ్మ మరణించగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంగళవారం సందర్శించి శాంతమ్మ భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, గ్రామసర్పంచ్ శంకరి అనిత, మాజీ ఎంపీటీసీ దొనికెల రమాదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన భూక్య శ్రీనునాయక్



కొడకండ్ల, మార్చి28 ప్రభాతవార్త :
మండలంలోని కడగుట్ట తండాకుచెందిన భూక్య శ్రీనునాయక్ జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో నిర్వహించిన జైభారత్ ఎస్సీ,బీసీ, ఎస్టీ పోరాట సంస్థల ఐక్యవేదిక సామాజిక విప్లవ రణభేరి తెలంగాణ రాష్ట్ర సదస్సులో జైభారత్ జాతీయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణమూర్తి నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల పోరాటం చేస్తానని, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన పోడు భూముల సమస్యలపట్ల వారి హక్కులపట్ల పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన జైభారత్ జాతీయ నాయకులకు, రాష్ట్ర నాయకులకు ఎస్సీ,బీసీ, ఎస్టీ రాష్ట్ర, జిల్లానాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

**-పేపర్ లీకేజీ నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోపేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందీప్, ధర్మభిక్షం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష పేపర్ల లీకేజీలో భాగంగా గ్రూప్1 పరీక్ష కూడా లీకైనట్లుగా వార్తలు వస్తున్నాయని వారు ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన నుంచి నియామకాలు లేక ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఇలాంటి చర్యలతో తీవ్ర నష్టం చేశాయని, లక్షల రూపాయలు వెచినవచించి విలువైన సమయం కేటాయించి లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాలకు కోచింగ్ తీసుకుంటున్నారని అన్నారు. బోర్డులో ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన బోర్డు చైర్మన్ బి.జనార్దన్‌రెడ్డి, బోర్డు కార్యదర్శి పాత్రపైన, సభ్యుల పాత్రపైన విచారణ జరిపించాలని వారు కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి చైర్మన్‌ను తొలగించి వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. పేపర్‌లీకేజీ వెనుక ఉన్నవారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓకు మెమోరాండం అందచేశారు. కార్యక్రమంలో రంజిత్, మహేష్, పాండు, అనిత, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై అనర్హతవేటు ప్రజాస్వామ్యానికి విరుద్ధం



పాలకుర్తి, మార్చి28 ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై మోడీ ప్రభుత్వం అనర్హత వేటువేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కాంగ్రెస్‌పార్టీ నాయకులు విమర్శించారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా, కుట్రపూరితంగా రద్దుచేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా టీపీసీసీ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, కొడకండ్ల, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యానాయక్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టులాంటిదని, నాడు బ్రిటీష్‌వారి చెరనుంచి దేశ స్వాతంత్ర్యం కొరకు తాను ఇచ్చిన మాటకు, నమ్మిన సిద్ధాంతం కోసం భగత్‌సింగ్ ఏవిధంగా కట్టుబడి ప్రాణాలు అర్పించాడో నేడు రాహుల్‌గాంధీ కూడా ఈ మతతత్వ బీజేపీ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు కంకణబద్ధుడై ఉన్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధీపై ఎన్నికుట్రలు చేసినా ప్రజలు రాహుల్‌గాంధీకే అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్‌నాయక్, ప్రభాకర్, రామిరెడ్డి, సురేష్‌నాయకులు చక్రాల రఘు, జలగం కుమార్, కడుదూరి ప్రభాకర్, జి.భాస్కర్, మహేందర్, రాజేష్‌నాయక్, హరీష్, ఐలేష్, సురేష్, శ్రీనివాస్, కొమురయ్య, చంద్రయ్య, సోమేశ్వర్, రాజు, వెంకన్న పాల్గొన్నారు.


# ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్‌పరీక్షలు

**– ఇంటర్ పరీక్షల్లో 130మంది విద్యార్థుల గైర్హాజరు**

జనగామ టౌన్, మార్చి28 ప్రభాతవార్త : జనగామ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల్లో భాగంగా మంగళవారం జిల్లాలో 18కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో జనరల్ పరీక్షలకు మొత్తం 3415మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 89మంది విద్యార్థులు గైర్హాజరుతో 3326మంది విద్యార్థులు 97.39శాతం హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌కు సంబంధించిన పరీక్షలకు గాను మొత్తం విద్యార్థుల సంఖ్య 447మంది హాజరు కావాల్సి ఉండగా 41మంది గైర్హాజరు కావడంతో 436మంది విద్యార్థులు 91.40శాతంతో హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా జనరల్ అండ్ ఒకేషనల్‌కు సంబంధించి మొత్తం 3892మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 130మంది గైర్హాజరు కావడంతో హాజరైన విద్యార్థుల సంఖ్య మొత్తం 3762 విద్యార్థులతో 96.66శాతంగా ఉందని డీఐఈవో తెలిపారు. మంగళవారం నిర్వహించిన పరీక్షా కేంద్రాల సందర్శనలో భాగంగా నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామ సోషల్‌వెల్ఫేర్ జూనియర్ కాలేజీ, ప్రెస్టన్ జూనియర్ కళాశాలను డీఈసీ కన్వీనర్ బైరి శ్రీనివాస్ సందర్శించి పరిశీలించగా, డీఈసీ సభ్యులు, ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు కె.ఆంజనేయులు, వి.లలిత జఫర్‌గడ్‌లోని ప్రభుత్వ కళాశాలను, అదేవిధంగా ఘన్‌పూర్‌లోని మోడల్ జూనియర్ కాలేజీ, ఘన్‌పూర్ కళాశాలలను సందర్శించినట్లు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి వారాల విరాళం

రఘునాథపల్లి, మార్చి28 ప్రభాతవార్త :



మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో శ్రీమాత ఎల్లమ్మ దేవస్థాన నిర్మాణంకోసం తనవంతు సహాయంగా బీఆర్ఎస్ రఘునాథపల్లి మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ రూ.5016విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొడిదేటి శంకర్, శగ శ్రీనివాస్, కొడిదేటి సిద్ధయ్య, కుమార్, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా ముసిపట్ల అశోక్



రఘునాథపల్లి, మార్చి28 ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ రఘునాథపల్లి మండల కార్యదర్శిగా గోవర్ధనగిరి గ్రామానికిచెందిన ముసిపట్ల అశోక్‌ను నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మంగళవారం నియామకపత్రం అందచేశారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని గ్రామగ్రామాన మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ మండల కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు, సహకరించిన పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మార్కెట్ వైస్‌చైర్మన్ విజయ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ లొక్కుంట్ల సృజన్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాలకుర్తి వార్త

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో హుండీలెక్కింపు

**- హుండీ ఆదాయం రూ.9.88లక్షలు**



చిల్పూర్, మార్చి28 ప్రభాతవార్త : చిల్పూర్ మండలంలోని శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈసందర్భంగా హుండీల ద్వారా మొత్తం రూ.9,88,767ఆదాయంతోపాటుగా ఒక అమెరికా డాలర్ లభించింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ జిల్లా ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, కార్యనిర్వహణాధికారి ఎన్.వెంకట్రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, డైరెక్టర్లు, అర్చకులు రవీందర్‌శర్మ,రంగాచార్యులు, చిల్పూర్ మండల డిప్యూటీ తహసీల్దార్, ఖాసీంనాయక్, చిల్పూర్ పోలీస్ సిబ్బంది, పద్మశాలీ సేవాసమితి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు కూలిన రామమందిరం



చిల్పూర్, మార్చి28 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న శ్రీరామ మందిరం మంగళవారం ఈదురుగాలులకు కూలిపోయింది. దీంతో మందిరం నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్న సభ్యులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈసంఘటనతో రెండులక్షల మేర నష్టం జరిగిందన్నారు. ఏదేమైనా శ్రీరామునికల్యాణం వరకు యధావిధిగా మందిర నిర్మాణం ఏర్పాటు చేస్తామని వారు తెలియచేశారు.

## స్వల్పగాయాలతో బయటపడిన గీతకార్మికుడు



కొడకండ్ల, మార్చి28 ప్రభాతవార్త : మండలంలోని రామవరం గ్రామంలో కల్లుగీత కార్మికుడు కారుపోతుల సోమన్న గౌడ్ (45) తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందికి జారి వేలాడుతుండగా స్థానికులు గమనించి జేసీబీ సహాయంతో సోమన్నను కాపాడారు. ఈసంఘటనలో సోమన్న స్వల్పగాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# ప్రజలకు హానీ కలిగించేలా చూస్తే చర్యలు తప్పవు

-జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశలత

-రైస్‌మిల్లులో విచారణ చేపట్టిన డిపిఓ

-నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని వెల్లడి

-కొండంపేటలో ప్రగతి పనుల పరిశీలన



మల్హర్‌రావు, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశలత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం కొండంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయతీ రికార్డులు, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం కొండంపేట పంచాయతీ పరిధిలో గల రైస్ మిల్లు వల్ల కాలుష్యం వెదజల్లుతోందని రైస్‌మిల్లు నుంచి విడుదల అయ్యే కాలుష్యం నీరు బొమ్మారవు చెరువులోకి వెళ్లి నీరు కలుషితం అయ్యి వెదజల్లుతూ సమీపంలో ఉన్న రైతుల పొలాల్లోకి కలుష్యం నీరు చేరడంతో పంట పొలాలు నిర్వీర్యం అవుతున్నాయని స్థానిక ఎంపిటీసీ ఏనుగు నాగరాణితో పాటు పలువురు రైతులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో డిపిఓ ఆశలత ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. వారివెంట ఎంపిఓ విక్రమ్ కుమార్, సర్పంచ్ కుమార స్వామి, ఎంపిటీసీ నాగరాణి, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్‌కు ఎన్‌సిసి ఎంతగానో ఉపయోగపడుతుంది

-ఎన్‌సిసి అధికారి గుండెల్లి రాజయ్య, ఆర్మీ విజయ్

మొగుళ్లపల్లి, మార్చి 28, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశ భక్తిని అలవర్చుకోవడానికి దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవడానికి ఉజ్వల భవిష్యత్తుకు ఎన్‌సిసి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎన్‌సిసి అధికారి గుండెల్లి రాజయ్య, ఆర్మీ విజయ్ అన్నారు. మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం 2023-24 సంవత్సరానికి గాను ఆర్టీమ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు సంవత్సరాలలో దేశభక్తి, జాతీయ సమైక్యత, సమాజం పట్ల సేవాభావాన్ని పెంపొందించడంతంట పాటు క్రమశిక్షణ మానసిక, శారీరక అభివృద్ధికి డ్రిల్, ఆయుధాల శిక్షణ, మ్యాప్ రీడింగ్ లాంటి అంశాలలో శిక్షణ మొదలగు అంశాలు పెంపొందుతాయని సూచించారు. ఈసెలక్షన్స్‌లో సామర్థ్య పరీక్షల ద్వారా 8మందిని సెలక్షన్ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల, మార్చి 28, ప్రభాతవార్త

మొగుళ్లపల్లి మండలకేంద్ర శివారుల చలివాగులో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. రంగాపురం, మొగుళ్లపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులు కుడుసుల హర్షవర్ధన్, బండారి అఖిల్ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈంఘటన దురదృష్టకరమని, తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పాఠశాల యాజమాన్యం మృతులు కుటుంబాలకు న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధు వంశీ కృష్ణ, ఎంపిటీసీ దెబ్బట అనిల్, నాయకులు రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, చిలుముల రాజమౌళి తదితరులు ఉన్నారు.



## మినిస్టీరియల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త



తెలంగాణ పంచాయతిరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడుగా బి జయపాల్‌రెడ్డి, అసోసియేట్ ప్రసిడెంట్లుగా పి శ్రీనివాస్, వి విద్యాసాగర్, జి శ్యాంసుందర్, వైస్ ప్రసిడెంట్‌గా జి విజయకుమార్, జనరల్ సెక్రటరిగా ఆర్ రవీందర్, జాయింట్ సెక్రటరీలుగా జే దేవేందర్, ఆదిత్యచక్రవర్తి, బి మార్కండయ, ట్రెజరర్‌గా జి రాజ్‌కుమార్, ఈసి మెంబర్‌లుగా శ్రీనివాసచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విద్యానాథ్, పవన్‌సాయిసూరి, రాములు, సయ్యద్ ఇర్ఫన్ హుస్సేన్, శ్రీధర్‌బాబు, స్టేట్ కౌన్సిలర్‌లుగా సతీష్‌కుమార్, నేతాజి, చీఫ్ అడ్వయిజర్‌లుగా మహబూబ్ హుస్సేన్, మహిళా కోఆర్డినేటర్‌లుగా రిషిత, రమాదేవి ఎన్నికయ్యారు.

## వర్క్‌షాప్‌లో ఐఎన్‌టియుసి బాయి బాట

భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త



హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లి ఏరియాలోని వర్క్‌షాప్‌లో మంగళవారం బాయిబాట కార్యక్రమం ఐఎన్‌టియుసి బ్రాంచి వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంకు భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి గండ్ర సత్యనారాయణరావు హాజరై కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, నాయకులు వేణుగోపాల్, రాములు, జనార్ధన్, కూతురు కుమార్, పోనగంటి కృష్ణ, గట్టురాజు, వినోద్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర పరామర్శ

భూపాలపల్లి, మార్చి28, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు మంతెన రాజేష్ భార్య రాజ్యలక్ష్మి హైదరాబాద్‌లో చికిత్స పొందుతుండగా మంగళవారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరామర్శించి వైద్యం చికిత్సలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎస్సీల వర్గీకరణను వెంటనే చేపట్టాలి

చిట్యాల, మార్చి 28, ప్రభాతవార్త



ఎస్సీల వర్గీకరణను వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని సోషలిస్ట్ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ నోముల శ్రీనివాస్, నియోజకవర్గ ఇంచార్జ్ భిక్షపతి, మండల ఇంచార్జ్ నేరేళ్ల ఓదేలు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎస్సీల వర్గీకరణ చేవడుతామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే విస్మరించిందని మండిపడ్డారు. గత తొమ్మిదేళ్లుగా కాలయాపన చేస్తూ ఎస్సీలను దగా చేస్తున్నారని అన్నారు. తమ నేత మంద కృష్ణ మాదిగ దేశంలోని 12రాష్ట్రాలలో ఉద్యమాన్ని చేపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు. ఈనెల 31న ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ కలెక్టరేట్‌ల వద్ద మహాధర్నా చేపట్టడం జరుగుతుందని, ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు పర్లపెల్లి కుమార్, బండారి భద్రయ్య, వంశీ, సారంగపాణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5నుండి చిట్యాలలో క్రికెట్ టోర్నమెంట్

చిట్యాల, మార్చి 28, ప్రభాతవార్త

చిట్యాల మండలకేంద్రంలో ఏప్రిల్ 5నుండి చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్(సిసిపిఎల్) టోర్నమెంట్స్ నిర్వహించనున్నట్లు కమిటీ నిర్వాహణ అధ్యక్షుడు చింతల మహేందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని క్రికెట్ క్రీడాకారులు(అభిమానులు) ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్లో ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.10వేలుగా అందిస్తామని తెలిపారు. ఈమేరకు జిల్లా పరిధిలోని స్థానికులకు మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. టీం క్రీడాకారులతో టీం కెప్టెన్స్ ఏప్రిల్ 5లోపు తమ టీంలను నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఒక టీం ప్రవేశ రుసుము రూ.1000లుగా, ఆధార్ జిరాక్స్ తప్పనిసరి అని ప్రకటించారు. పూర్తి వివరాలు, క్రికెట్ టీం నమోదు కోసం సిహెచ్ మహేందర్(ఆర్గనైజర్) 9000586300, కట్కూరి రాజేందర్ 8886824179, గుండ వెంకటేష్ 8688762023, గాజుర్ల అఖిల్ 9603073532, బోయిని కిరణ్ 9392261585 ఫోన్ నంబర్‌లను సంప్రదించాలని వారు వివరించారు.

## విద్యార్థులకు పోషక ఆహారంపై అవగాహన

భూపాలపల్లిరూరల్, మార్చి28, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. కిషోర బాలికలకు పౌష్టికాహారం, రక్త హీనతపై అవగాహన కల్పించి రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించిన అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, గ్రామ సర్పంచ్ గోవిందుల రాజమ్మ, ఉప సర్పంచ్ మహేష్, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, లక్ష్మి, రవళి, నరసమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో గ్రామాల అభివృద్ధి

**-జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు**

బయ్యారం, మార్చి28, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి సిఎం కేసీఆర్ గ్రామాలపై ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారని దీంతో గ్రామాలు పురోభివృద్ధి సాధిస్తున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. మంగళవారం పిఎసిఎస్ చైర్మన్ మూలమధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బయ్యారం మండలకేంద్రంలోని ఐటిడిఏ నిధులతో మండలంలోని బాల్యతండా నుండి బాలాజీపేట వరకు బిటిరోడ్డు, బయ్యారం నుండి జగ్గతండా మీదుగా లింగమంతుల ఆలయం వరకు



బిటిరోడ్, లక్ష్మినర్సింహపురం-అనంతారం మధ్య హైలెవల్‌బ్రిడ్జి నిర్మాణం, గొల్లగూడెం నుండి అనంతారం వరకు బిటిరోడ్డు, మొట్లతిమ్మపురం వట్టేవాగుపై హైలెవెల్ బ్రిడ్జినిర్మాణం, వెంకట్రాంపురం నుండి జగ్గతండా వరకు బిటిరోడ్ నిర్మాణ పనులు మొత్తం 11.16కిలోమీటర్లకు రూ.15.25కోట్లతో నిధులు మంజూరుచేసినందున సిఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు తిరుమల శైలజ, తమ్మిశెట్టి కుమారి, సర్పంచ్‌లు బిజ్జ స్వరూప, గుగులోతు రాజు, ఉపసర్పంచ్‌లు వీరబోయిన కవితసంపత్, పెండ్యాల సుధాకర్, గుంజ వీరస్వామి, కోఆప్షన్‌సభ్యుడు షేక్ బాబా, మండలప్రధాన కార్యదర్శి బత్తిని లింగమూర్తిగౌడ్, నాయకులు శ్రీనివాస్, వెంకటపతి, మిక్కా, రాకేష్, నాగు, కిరణ్, గోపాలరావు, వెంకటేశ్వర్లు, లింగయ్య, ఐలయ్య, శ్రీకాంత్, శ్రీను, సంపత్, భావ్‌సింగ్, గిరి, సాంబయ్య, రాంజీ, నరేష్, కిషోర్, దేవోజీ, రమేష్, ప్రవీణ్, యాకయ్య పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల నుంచి ప్రాణహాని ఉంది

**- ఎస్పీకి విన్నవించిన జర్నలిస్ట్ అయోధ్యరామయ్య**

మహబూబాబాద్, మార్చి28, (ప్రభాతవార్త)

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నందినగర్‌లో ఉన్న సర్వేనెం.287లో ప్రభుత్వ భూమిని కబ్జాచేసిన వారితో నాకు ప్రాణహాని ఉందని ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్‌కు మంగళవారం విన్నవించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేను అదేకాలనీలో నివాసం ఉంటున్నానని కాలనీ సమీపంలో ఉన్న సుమారు 57ఎకరాల ప్రభుత్వ భూమిలో గుట్టలు, చెట్లు ఉండేవి. ఆగుట్టల చుట్టూ ఉన్న చిన్నచిన్నరాళ్లను పెల్చివడేసి పెద్దపెద్ద రాళ్లను మాత్రమే మిగిల్చారు. విషయాన్ని ప్రస్తుత కలెక్టర్‌కు సమాచారం ఇవ్వగా బండరాళ్లను పెల్చడం వారు నిలిపివేశారు. సుమారు 5ఎకరాల బోడుపై కొంతమంది రౌడీషీటర్‌లు గుట్టను ఆక్రమిస్తూ రేకులతో తాత్కాలికంగా షెడ్‌లు నిర్మించి చిన్నచిన్న బిట్లుగా చేసి పేదలకు అధిక ధరలకు అమ్ముతున్నారు. అది ప్రభుత్వ భూమి అని ఎవరు కొనకుండా ప్రజల్లో చైతన్యపరుస్తున్నాను. ఆ గుట్టను సమీప లావానివట్ట యజమాని దగ్గర నేను కొన్నానని అది నా ప్రాపర్టీ అని అందుకు నేను అతనికి జర్నలిస్ట్‌గా ఎదురువస్తున్నానని నన్న హత్యచేయడానికి గత మూడురోజులుగా నా ఇంటిచుట్టూ కొంతమంది రౌడీషటర్‌లను వెంటవేసుకొచ్చి రాత్రింబవళ్లు తిరుగుతూ చెవుల్లు తూట్లుపడుతూ బండబూతులు తిడుతూ నన్ను కొట్టే ప్రయత్నంలో ఉన్నారని వాపోయాడు. నా ద్విచక్రవాహనంపై వచ్చేక్రమంలో నా వాహనాన్ని ఢీకొట్టాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నా ఇంటి చుట్టూ ఉన్న సర్వేనెంబర్ 287కు సంబందించి గుట్టలు పర్యావరణం ప్రభుత్వ భూములు వాటి సమాచారం కలిగి ఉన్నందున తరచూ అక్కడ జరిగే భూఆక్రమణలను వార్తల రూపంలో అందజేస్తున్నందున నాపై క్షక్ష పెంచుకొని రౌడీషీటర్‌లతో కలిసి నన్ను, నా కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నా కుటుంబాన్ని కాపాడాలని వేడుకుంటున్నట్లు తెలిపారు.

# పేదలకు కళ్యాణలక్ష్మి వరం:ఎమ్మెల్యే

మహబూబాబాద్, మార్చి28, (ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదలకు ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన చెక్కులపంపిణీ కార్యక్రమంలో పాల్గొని తహశీల్దారు నాగభవానితో కలిసి 218మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ.. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని, సిఎం కేసీఆర్ సహాయంతో ఎంతోమంది పేద కుటుంబాలకు పెళ్లిల భారం తగ్గిందని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో



లేనివిధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అని కొనియాడారు. ఎన్నికల్లో హామిలు ఇచ్చి చేయని ప్రభుత్వాలు ఉండేవి కాని ఇప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేరుస్తూ ఇవ్వని హామిలు కూడా నెరవేరుస్తున్న ఘనత సిఎంకు దక్కుతుందన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వం వెనుక ప్రజలు ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, జెడ్పిటిసి ప్రియాంక, వార్డు కౌన్సిలర్ గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

డోర్నకల్, మార్చి28, (ప్రభాతవార్త)

ఇటీవల విద్యుత్‌షాక్‌తో ప్రమాదవశాత్తు మున్సిపాలిటీలో మెకానిక్‌గా పనిచేస్తున్న మక్క వెంకటేశ్వర్లు ఇల్లు పూర్తిగా దగ్దమైన విషయం తెలిసిందే. అందుకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి వంటసామాగ్రితోపాటు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పాటి రమేష్, కోశాధికారి మురళి, మాజీ జోన్ చైర్మన్ విత్తనాల సుధాకర్, గోపాల్‌వర్మ, యశోదజైన్, భూమన అశోక్, నరేష్, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు. అలాగే మున్సిపాలిటీలో విదులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఇల్లు పూర్తిగా



దగ్ధంకావడం అందుకు ఆ కుటుంబాన్ని మున్సిపాలిటీ పాలకమండలి సభ్యులతోపాటు అధికారులు ఆదుకోవాలని లయన్స్‌క్లబ్ సభ్యులు కోరారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకెళ్లాలి

మరిపెడ, మార్చి28, (ప్రభాతవార్త)



దివ్యాంగులు సమాజంలో మనోధైర్యంతో ముందుకెళ్లాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన దివ్యాంగుల కృత్రిమ అవయవాల గదిని చైర్‌పర్సన్ గుగులోతు సింధూరతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాక్సిడెంట్‌లో గాని, సాధారణంగా గాని కాలు,చేతులు కోల్పోయిన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీచేయడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో దివ్యాంగులు చిన్నచూపుకు గురికాకుండా సమాజంలో అందరితో సమానంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ కమీషనర్ ఏ.రాజు, వార్డుకౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయ హుండి లెక్కింపు

కురవి, మార్చి28, (ప్రభాతవార్త)

భద్రకాళిసమేత వీరభద్రస్వామి దేవాలయ హుండిలెక్కింపు మంగళవారం నిర్వహించారు. గత మూడు నెలలకు గాను స్వామివారి హుండి ఆదాయం రూ.39,13,923కాగా, అమ్మవారి హుండి ఆదాయం రూ.13,30,682 వచ్చాయని మొత్తంగా ఆలయ హుండి లెక్కింపులో రూ.52,44,605 వచ్చాయని తెలిపారు. ఆదాయ లెక్కింపు పరిశీలకులుగా ఎన్.కవిత, ఆలయ ఈవో లు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో గొర్రెలు మృతి

మరిపెడ, మార్చి28, (ప్రభాతవార్త)



ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతంతో రెండు గొర్రెలు మృతిచెందిన సంఘటన మండలంలోని లచ్చతండా గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోత్ వీరన్న తనకున్న గొర్రెలను మేతకోసం రోజువారీగానే తండాశివారులో మేపుతుండగా ప్రక్కనే ఉన్న లైన్‌విద్యుత్ తీగలు తెగిపడడంతో గొర్రెలు వాటికి తాకి అక్కడికక్కడే మృతిచెందాయన్నారు. వీటి విలువ సుమారు 24వేలు ఉంటుందని తెలిపారు.

## అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలి



మరిపెడ, మార్చి28, (ప్రభాతవార్త)

ప్రభుత్వ అధికారులు ఏ కార్యాలయంలో, ఎక్కడ విధులు నిర్వర్తించినా అంకితభావంతో విధులు నిర్వహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి ఆధ్వర్యంలో ఇంచార్జ్ కమీషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సత్యనారాయణరెడ్డికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటీలో తనదైన శైలిలో ముద్రవేశారన్నారు. అధికారులు చేసిన పనితీరు ప్రజల మనసులో సుస్థిరస్థానాన్ని సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ.రాజు, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, వార్డుకౌన్సిలర్లు, అంగన్‌వాడీటీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో వెలుగు నింపేది చదువే

**- మంత్రి ఎర్రబెల్లి**

తొర్రూరు రూరల్, మార్చి28, ప్రభాతవార్త



సమాజంలో ప్రతి విద్యార్థికి మార్కులతోపాటు మార్పు కూడా ఎంతో అవసరం అని పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక ప్రేమానురాగాలు చొరవచూపాలని రాష్ట్రపంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని వందేమాతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల పదొవ తరగతి విద్యార్థుల పబ్లిక్‌పరీక్షల ప్రత్యేక అధ్యయన శిభిరం ముగింపు సభలో మంత్రి మాట్లాడుతూ.. జీవితంలో పిల్లలకు చదువు వెలుగునింపుతుందని పిల్లల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని సౌకర్యాలు మౌళికవసతులతో మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి జీవితంలో మార్పులు కొనమానం కాదని మార్పు అవసరం అని పిల్లలు ఎప్పుడూ చెడ్డవారు కాదని పరిస్థితులు వారిపై ప్రభావం చూపుతుందన్నారు. కార్పోరేట్‌స్థాయి విద్యార్థులకు దీటుగా శిభిరం ద్వారా మెలుకువలు నేర్పడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్, శిక్షణ కలెక్టర్ పింకేష్‌కుమార్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివాల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, జిల్లాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి రామారావు, ఆర్డివో రమేష్, తహశీల్దారు నాగేంద్రప్రసాద్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం కలగాలి

**వైద్యులు అంకితభావంతో సేవలందించాలి : కలెక్టర్ కె.శశాంక**

తొర్రూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త

ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించేవిధంగా వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్యమహిళ ప్రత్యేక శిభిరాన్ని అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్‌తో కలిసి సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. వివరాల నమోదు, ఆయుష్, స్త్రీపురుషుల ప్రత్యేక ఓపి గదులను పరిశీలించారు. అన్నివిధాలుగా పేషెంట్స్‌కు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించాలన్నారు. శాంపిల్స్ సేకరించి రోగులను గుర్తించి రిఫర్‌చేయాలని, రిఫరల్ శాంపిల్స్ చేయడం పెరిగేలా చూడాలని తెలిపారు. ప్రతిమహిళ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న 8సమస్యలకు వైద్యం అందించడం కోసం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో రామదేవి, డిప్యూటి డిఎంహెచ్‌వో మురళీధర్,



ఆర్డివో ఎల్.రమేష్, నీరజ్, నిరంజని, కమీషనర్ కుమార్, తహశీల్దారు నాగేంద్రప్రసాద్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిరుదాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

నర్సింహులపేట, మార్చి 28, ప్రభాతవార్త



చిరు ధాన్యాలు చిన్న,పెద్ద తేడా అనేది లేకుండా ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మండలంలోని ముంగిమడుగు సర్పంచ్ మేర్గ శంకర్‌గౌడ్, ఎంపిటీసి గుగులోతు రవినాయక్ అన్నారు. సోమవారం ముంగిమడుగు గ్రామంలో మహిళా శిశు మాసోత్స వాలను పురష్కరించుకుని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ప్రధర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూఫర్‌వైజర్ విజయ, అంగన్‌వాడీలు చంద్రకళ,ఏఎన్ఎం నాగలక్ష్మి, ఉపసర్పంచ్ సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

తొర్రూరు రూరల్, మార్చి 28, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళ వారం నూతనంగా ఎన్నుకున్నారు. అసోసి యేషన్ అధ్యక్షు లుగా బానోత్ లాలు, ఉపాధ్య క్షులుగా మైలపాక అశోక్, సెక్రటరీగా ధరావత్ నగేష్, ట్రేసరర్‌గా ఘన పురం రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా పులిగిల్ల బిక్షపతి, స్పోర్ట్‌అండ్ కల్చరల్ సెక్రటరీగా పల్లవి, మహిళ ఈసి మెంబర్‌గా విజయలు ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారులు ప్రవీణ్‌రాజు, రఘురాంరెడ్డిలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటి పన్నులపై నిర్లక్ష్యం చూపొద్దు : కలెక్టర్ శశాంక

**-అభివృద్ధి జరుగాలంటే వసూళ్లు చేయాలి**

తొర్రూరు రూరల్, మార్చి28, ప్రభాతవార్త




నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఇంటిపన్నుల వసూళ్లపై అధికారులు నిర్లక్ష్యం చూపొద్దని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో పాలకమండలి బడ్జెట్ సమావేశం చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు ఇంటిపన్ను వసూళ్లలో నిర్లక్ష్యం చూపితే అభివృద్ధి కుంటుపడుతుందని ఇప్పటికే వందశాతం పూర్తికావాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని సిబ్బంది కొరత ఉన్నట్లైతే అదనంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరన అభిలాషఅభినవ్, మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్‌లు భూసాని రాము, తూనం రోజ, సంగీత, పేర్ల యమున, దారావత్ సునిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపొద్దు

**- ఉప వైద్యాధికారి మురళీధర్**

దంతాలపల్లి, మార్చి 28, ప్రభాతవార్త


మహిళలు ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు నిర్వహించుకోని పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి మురళీధర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాధమిక వైద్యఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలు చేసి ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్యమహిళ శిభిరంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతివారం 8రకాల వైద్యపరీక్షలు ఈ శిభిరంలో నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం ఇప్పటికే వైద్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపుతుం దన్నారు. ముఖ్యంగా అంగన్ వాడీ టీచర్లతోపాటు ఆయా లు వైద్యపరీక్షలు నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చైతన్య, స్పందన, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిరజ, సుధ, సిహెచ్‌వో బాలాజీ, ఏఎన్ఎం సుభద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## భయాన్ని వీడి ధైర్యంగా పరీక్షలు రాయండి : డిఈఓ

నెల్లికుదురు, మార్చి 28, ప్రభాతవార్త



రాబోవు 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు భయాన్ని వీడి, చదువుకున్న పరిజ్ఞానాన్ని గుర్తుకు తెచ్చుకుని ధైర్యంగా పరీక్షలు రాయండి డిఈఓ రామరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులను ఏలా పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నారు. సంసి ద్ధులను చేయడానికి ఏలాంటి ప్రత్యేక కార్యచరణ కార్యక్రమాలు చేపట్టారు. ఎంతమంది పరీక్షలు రాయబోతున్నారనే పలు విషయాలను ఎచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ఎచ్ఎం వెంకట్రాజయ్య, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి పుష్పగుచ్చం అందచేత

నెల్లికుదురు, మార్చి 27, ప్రభాతవార్త



మండలానికి నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన క్రాంతి కిరణ్‌ను మంగళవారం మర్యాధ పూర్వకంగా నెల్లికుదురు సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, బిఅర్ఎస్ నాయకులు వెన్నాకుల శ్రీనివాస్‌లు కలుసుకుని శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చాన్ని అందచేయగా,అదే విదంగా మంగళవారం ఎల్‌ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు వీరన్ననాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామగిరిలో బిఅర్ఎస్ పార్టీలో చేరికలు

నెల్లికుదురు, మార్చి 28, ప్రభాతవార్త



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 5వ వార్డు సభ్యురాలు గడీల మంగమ్మ భర్త అంజయ్యతోపాటు పలువురు కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులు బిఅర్ఎస్ పార్టీ తీర్ధం పుచ్చుకోగా, పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపిపి జెల్ల వెంకటేష్, ఎంపిటీసి ఆదూరి సుభాషిణి కళాధర్‌రాజుతోపాటు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు డొనికెన శ్రీనివాస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించే విధంగా ముందుకు సాగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకులాన్ని మంగళవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి బాలికలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షలకు వారు సిద్ధమవుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పదికి పది జిపిఎ సాధించిన వారికి తాను స్వయంగా ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు పారితోషికం ఇస్తానని, ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానిస్తామని అన్నారు. గ్రామీణ వాతావరణం నుండి, రైతు కుటుంబాల నుండి వచ్చిన బిడ్డలు తమ కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులకు పేరుతెచ్చిపెట్టే విధంగా ఉన్నత విద్యలను అభ్యసించాలని, అ ందుకు ఎస్ఎస్‌సితో పాటు ఇంటర్మీడియట్ స్థాయిలు పునాదులని అన్నారు. ఏదో ఒకటి సాధించాలనే తపనతో చదువులను కొనసాగించాలని సూచించారు.



పరీక్షా ప్యాడ్లు డొనేట్ చేసిన యువకుడు గురుకులంలోని పదవ తరగతి బాలికలకు గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు మందుల ప్రవీణ్ పరీక్షా ప్యాడ్లను డొనేట్ చేసాడు. వీటిని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన ప్రవీణ్ ప్లంబర్ పని చేస్తూ తాను సంపాదించుకున్న దానిలోనే కొంత ఖర్చు పెట్టి విద్యార్థులను ప్రోత్సహించే విధంగా వారికి పరీక్షల సమయంలో ఉపయోగపడే సామాగ్రి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి కాసిం, ఎండి రహీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్‌రావులతో పాటు పలువురు ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

### వాహనం సీజ్-ముగ్గురిపై కేసు



గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని భవానిగడ్డతండాలో మంగళవారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఒక అశోక్‌లిలాండ్ వాహనంలో లోడ్ చేసి తరలిస్తున్న 30 బస్తాల (15క్వింటాళ్లు) నల్లబెల్లం, మూడు బస్తాల పటిక, 30 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు తెలిపారు. తండాలో నిర్వహించిన సోదాల్లో 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నల్లబెల ్లం తరలించేందుకు ఉపయోగిస్తున్న వాహనంతో పాటు బెల్లం, పటిక, నాటుసారాయి సీజ్ చేసి గూడూరు కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఇందుకు భాధ్యులైన భవానిగడ్డతండాకు చెందిన భూక్య సురేష్, ఇంటికన్నె గ్రామానికి చెందిన కొర్ర భద్రమ్మ, వాహనం డ్రైవర్ పీట్ల రాజులపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జయశ్రీ, హెచ్‌సి బుచ్చయ్య, సిబ్బంది సుధ్యాకర్, వెంకన్న, నరేష్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం మృతి చెందిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు కాల్సాని వెంకటేశ్వర్లు కుటుంబ సభ ్యులను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శించారు. గూడూరులోని మృతుడు వెంకటేశ్వర్లు నివాసానికి స్థ ానిక బిఆర్ఎస్‌పార్టీ నాయకులతో తరలి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ వెంకటేశ్వర్లు చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అతని భార్య, కుమారులు శ్రీనివాస్‌రెడ్డి, వేణుమాధవరెడ్డిలతో మాట్లాడి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, జలగం సంపత్‌రావు, ముక్క లక్ష్మణ్‌రావు, ఎండి రహీం, చీదురు వెంకన్న, వాంకుడోతు కటార్‌సింగ్, బోడ ఎల్లయ్య, బాషిపాక నవీన్, వల్లెపు నాగరాజు తదితరులు ఉన్నారు.

## గూడూరు ఎస్ఐగా రాణాప్రతాప్



గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

గూడూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్ఐ రాణాప్రతాప్ మంగళవారం విధుల్లో చేరారు. మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో జరిగిన ఎస్ఐల బదిలీలలో భాగంగా గూడూరులో పని చేసిన ఎస్ఐ సతీష్‌గౌడ్ మహబూబాబాద్ హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ కాగా నెల్లికుదురలో విధులు నిర్వహిస్తున్న రాణాప్రతాప్ గూడూరుకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో రాణాప్రతాప్ మంగళవారం గూడూరు ఎస్ఐగా భాధ్యతలు చేపట్టారు.

## గ్రామ రైతు కోఆర్డినేటర్ల నియామకం

గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట గ్రామ పంచాయతి పరిధిలోని వెంగంపేట, కేశవపట్నం గ్రామాలకు రైతు కోఆర్డినేటర్లను నూతనంగా నియమించారు. ఈమేరకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మంగళవారం గూడూరులో ఈ విశయాన్ని ప్రకటించారు. గ్రామ సర్పంచ్, ప్రజలు, రైతుల అభ్యర్థ నల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వెంగంపేట రైతు కోఆర్డినేటర్‌గా ఎర్రబోతుల యాదగిరి, కేశవపట్నం రైతు కోఆర్డినేటర్‌గా గుగులోతు జవహర్‌లను నియమించినట్లు ప్రకటించారు. గ్రామ ప్రజల సమక్షంలో వీరి ఎంపిక చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త

శ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి మహోత్సవం మరియు రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలలో భాగంగా నర్సంపేట మండలం గురిజాల గ్రామ గౌడ సంఘం కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో భక్తి శ్రద్ధలతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపిటిసి, సర్పంచ్, పిఏసిఎస్ చైర్మన్, ఉప సర్పంచ్, గౌడ సంఘం కమిటీ భాధ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి..**

నర్సంపేట మండలం గురిజాల గ్రామ గౌడ కుల సంఘం కమిటీ వారి ఆహ్వానం మేరకు విశిష్ట అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి 10,000 రూపాయలను గౌడ కుల సంఘా పెద్దలకు నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో గురిజాల గ్రామ గౌడ కుల సంఘం పెద్దలు, ముఖ్యులు, బీజేపీ నాయకులు గడ్డం ఆంజనేయులు, కక్కెర్ల రవి, మాటురి అశోక్ చారి, వార్డు మెంబర్ ఆముదాల రమేష్, యూత్ సభ్యులు అశోక్, సతీష్, వంశీ, ప్రశాంత్, రాజు, అఖిల్, నిఖిల్, సురేష్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయినివహాడ్ గ్రామంలో ఆదర్శ యూత్ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన దూసరి శౌరయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు యూత్ సభ్యులు బాదిత కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు.

## హనుమాన్ భక్త మండలి సాయం



గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద యువకుడు నాగెల్లి భిక్షపతి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను స్థానిక హనుమాన్ భక్తమండలి సభ్యులు మంగళవారం పరామరి ్శంచారు. ఈ సందర్భంగా వారికి రూ.7వేల నగదుతో పాటు 50 కేజీల బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి ప్రతినిధులు మేర్గు మల్లయ్య, బీరం శ్రీపాల్‌రెడ్డి, బల్సుకూరి సంపత్, బండారి యుగేంధర్, నాగెల్లి వీరస్వామి, మాలోతు బాలు, జరుపుల గణేష్, పాపని రమేష్, కరుణాకరలతో పాటు కాలనీ పెద్దలు నాగెల్లి వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గడికామరాజు జాతరకు తరలిరవాలి



గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు శివారు కిచనపల్లి గ్రామంలో పడిగవారి ఇలవేల్పు గడికామరాజు జాతరకు ఆదివాసీలు పెద్దెత్తున తరలిరావాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు కోరారు. గూడూరులో మంగళవారం పడిగె వంశీయులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కిచనపల్లి గ్రామంలో వచ్చే నెల 4 నుండి మూడు రోజుల పాటు ఈ జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్కడి మాజీ ఎంపిపి నారాయణ, పడిగె సమ్మయ్యల ఆధ్వర్యంలో ఈ జాతర నిర్వహించడం జరుగుతుందని, పడిగె వంశానికి చెందిన ఆదివాసీ కుటుంబాలు జాతరకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పడిగె వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, మంగయ్య, నగేష్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**టిజివో ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం**

**ప్రారంభించిన హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 28:**
ప్రభుత్వ ఉధ్యోగాల్లో విధులు నిర్వహించే వారే కాకుండా సామన్య ప్రజలు సైతం క్యాన్సర్ నివారణ కోసం అవగాహన కలిగి ఉండాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా టిజివో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒమెగా బన్ను హస్పిటల్ సహాయంతో టిజివో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు అద్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి ముఖ్య అతిధిగా పాల్గొని వైధ్య శిభిరాన్ని ప్రారంభించి ఉధ్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ క్యాన్సర్ సాదారనమైన వ్యాధి కాదని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యాది నిర్ధారణ పరక్షలపై నిర్లక్షం తగదని పరీక్షలతోనే ప్రాధమిక ధశలోనే వ్యాది నిర్ధారణ అవుతుందని ఆలస్యం అయితే ప్రాణాలకు ప్రమాదం కలుగుతుందని అన్నారు. నలభై సంత్సరాలు దాటిన వారికి రకరకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని ఎలాంటి సమస్యల లక్షణాలు ఉన్నా తక్షణమే వైధ్యులను సంప్రదించాలని సూచించారు. ఒమెగా బన్ను హాస్పటల్ ఆద్వర్యంలో ఉచితంగా బ్రెస్ట్ సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించడం సంతోషించ దగ్గ విషయం అని అన్నారు. ఈ సమావేశంలో డిఆరడివో శ్రీనివాస్ కుమార్, జిల్లా విధ్యా వైధ్యాదికారి డా.సాంబశివరావు, రెడ్ క్రాస్ సొసైటి పాలక మండలి సభ్యులు బన్ను ఆరోగ్యదా సేవా సమితి డైరెక్టర్ ఈవి.శ్రీనివాస్, టిజివో నాయకులు మురళీధర్ రెడ్డి, హరిప్రసాద్, మేన శ్రీను, డిపిఆర్వో లక్ష్మణ్, భూపాల్ రెడ్డి, డా.శ్రీనివాస్, సురేశ్ కుమార్, నాగ నారాయణ, మాధవ రెడ్డి, శేషు, రఘుపతి రెడ్డి. వెంకటేశ్వర్లు, విజయ నిర్మల, మహిళా అధికారులు శ్రీమతి నీరజ, వసంత లక్ష్మి, మాధవి లత, విజయ లక్ష్మి, వైధ్య అధికారులు డా.మధన్ మోహన్, డా.ఉమాశ్రీ, డా.అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## వేసవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

**నీటి సరఫరా,ఇంజనీరింగ్,డీఆర్ఎఫ్,టౌన్ ప్లానింగ్,శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్ష**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వేసవిలో వేడి గాలులు, అగ్ని ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని గ్రేటర్ మేయర్ గుండుసుధారాణి బల్దియా ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో వేసవిలో వేడిగాలులు, అన్ని ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై నీటి సరఫరా, ఇంజనీరింగ్, డిఆర్ఎఫ్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలంలో 11 రకాల రెడ్ కేటగిరి మెటీరియలైన స్క్రాప్ గోడౌన్స్, పయింట్స్ వార్నిష్ గోడౌన్స్, ఆయిల్ స్టోరేజెస్, ఫైర్ క్రాకర్స్, టింబర్ డిపో, వేర్ హౌస్‌గోడౌన్స్, గన్నీ బ్యాగ్స్, రసాయనాలు ఇండస్ట్రీలు, హాని కలిగించేవి నివాస ప్రాంతాల్లో నిల్వ ఉండకుండా చూడాలని ఆయా వాణిజ్య సంస్థలు ప్రాథమిక కనీస అగ్నిమాపక భద్రతా చర్యలు, పోర్టబుల్‌ఫైర్-ఎక్స్ంగ్విషర్స్, ఇసుకతో బకెట్లు, నీటి నిల్ల సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యాపార, వాణిజ్య, ప్రదేశాల్లో, పత్తి, పరిశ్రమలో, గోదాముల్లో, ఇండ్లల్లోను అగ్నిప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు దరిచేరవని, దీనిపై నగర ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. వేసవిలో తీవ్ర వేడి గాలులు వీచి అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై సర్వే నిర్వహించి ప్లాస్టిక్, రసాయనాలు, మొదలైన మండే వస్తువులు నిల్వ ఉండకుండా అగ్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో బల్దియా అదనపు కమీషనర్ రవీందర్, ఎస్ఈలు కృష్ణరావు, ప్రవీణ్‌చంద్ర, ఉప కమీషనర్ అనిస్ఉర్‌రషీద్, సీఎం హెచ్‌వో డాక్టర్ రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, డీఎఫ్‌వో శంకరలింగం, ఎంహెచ్ఓ జ్ఞానేవశ్వర్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంతలో పరేషాన్

**అంగట్లో అధికారుల నిర్లక్ష్యానికి నిధర్శనం**

**గుత్తేదారుల సిండికేట్ పేరుతో ఇష్టారాజ్యం**

**ఎల్కతుర్తి, ప్రభాతవార్త, మార్చి 28:**
మండల కేంద్రంలోని సంతలో పశువుల వేలం పాట గత పదిహేను సంవత్సరాలుగా మార్చిలో రీ టెండర్ నిర్వహిస్తారు. మార్చి వచ్చిందంటే నువ్వా నేనా అనే విధంగా టెండర్ ప్రక్రియ మొదలుతో చాటుమాటున సెటిల్‌మెంట్ చేసుకుని గ్రామ పంచాయితీ ఆధాయానికి మండల పరిషత్ అధికారులు గండీ కొడుతున్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో కొందరు గేత్తేధారులు అజామాయిసి చెలాయిస్తూ వారి కనుసన్నల్లో వ్యవహారం నడిపిస్తున్నారు. గ్రామ పంచాయితీకి లాభం వస్తే ఏంటి రాకుంటే ఏంటని ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవడంతో గ్రామ పంచాయితి అభివృద్ధి కుంటుపడుతుంది.

**తగ్గిన ఆధాయం:**
ఒకప్పుడు గ్రామ పంచాయితికి ఉన్న పదహారు లక్షలు నడిచిన టెండర్ ఈ సంవత్సరం వచ్చే సరికి ఏడు లక్షలకు కుదించుకు పోయిందని గ్రామస్థులు అంటున్నారు. ఈ సంవత్సరం 62మంది టెండర్ ప్రక్రియలో పాల్గొనగా స్థానికులకు మాత్రమే అవకాశాలు కల్సించాలని కరపత్రాలలో ప్రింట్ చేయాలని సూచించారు. గ్రామ పంచాయితీకి ఆదాయం రావాలన్నా గ్రామం అభివృద్ధి చేందాలన్నా నిభందనలతో కూడిన తీర్మాణం అవసరమని అంటున్నారు. అంగల్లోకి వచ్చే గొర్రెలు మేకలు, చిల్లర ధుకాణాలు కలుపుకుని వారానికి 16వేల నుంచి 18వేల వరకు ఆధాయం ఉంటుందని కమిటి వర్గాలు ఆరోపిస్తున్నాయి. టెండర్ దక్కించుకున్న వ్యక్తి ఆదాయంలో నుండి మూదవ భాగం గ్రామ పంచాయితీకి చెల్లించాల్సి ఉంటుందని మిగతా డబ్బులు విడుదల ప్రకారం ఏడు లక్షల రూపాయలు చెల్లించాల్సి అవసరం ఉంటుందని తెలిపారు.

**నిభందలనకు తూట్లు:**
నిభందనల ప్రకారం టెండర్ దక్కించుకున్న వ్యక్తి కమిటి నియమాల ప్రకారం డబ్బులు చెల్లించకుండా నిర్ళక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని అలాంటి గుత్తేదారులకు అంగడి కమిటి సభ్యులు అధికారులు వత్తాసు పలుకుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. కరపత్రాల్లో ఒకతీరు టెండర్లు జరిగే విధానం మరో తీరు ఉండడంతో అక్రమాలు జరగే అవకాశాలు ఉంటాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందాలంటే టెండర్లల్లో అవకతవకలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కోరుచున్నారు. ఈ సంవత్సరంలో జరిగే టెండర్‌లో కోత్తవారికి లేదా మోసాలు జరగకుండా తగు జాగ్రత్లలు తీసుకుంటే బాగుంటుందని గ్రామస్తులు సామాజిక వాధులు మండల ప్రజలు కోరుచున్నారు.





## పది పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**మహబూబాబాద్, మార్చి28, ప్రభాతవార్త**



పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 209పాఠశాలలకు సంబందించిన 4160మంది విద్యార్థులు, 4301మంది విద్యార్థినులు మొత్తంగా 8461మంది పదొవతరగతి పరీక్షలు రాసేందుకు 50పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పెర్కొన్నారు. ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8.30గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. అందుకు తగినట్లుగా ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు నడుపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షకేంద్రాల పరిసర ప్రాంతాల్లో జీరాక్స్ సెంటర్లు మూసివేయించడం జరుగుతుందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో చిఫ్ సూపరింటెండెంట్ ఉంటారని సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాలు తెరవడం జరుగుతుందన్నారు. పరీక్షాకేంద్రాల ఆవరణలో వైద్యశిభిరం ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ పాకెట్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఇనుగుర్తి మండలకేంద్రం సి కెటగిరిలో ఉన్నందున పోలీస్‌శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏపిడి సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, విద్యుత్‌శాఖ అధికారి నరేష్, వైద్యశాఖ అధికారి హరీష్‌రాజ్, ఇంచార్జ్ పంచాయతీ అధికారి ధన్‌సింగ్, మున్సిపల్ కమీషనర్‌లు కుమార్, శ్రీనివాస్, డిఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు



**ఐనవోలు,మార్చి28,ప్రభాతవార్త**
ఐలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు,దేవాదాయశాఖ పరిశీలకులు సంజీవరెడ్డి పర్యవేక్షణలో మంగళవారం మహబూబాబాద్ లక్ష్మీ వెంకటేశ్వర సేవ సమితి సభ్యులు ఆలయ హుండీ లెకి ్కంపు చేపట్టారు.వారాంతపు జాతరలో భాగంగా సా ్వమివారికి భక్తులు చెల్లించిన మొక్కుల కానుకలు నగదు రూపంలో రూ.29,72,202ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు.అలాగే టిక్కెట్ల ద్వారా రూ.91,10,124లు రాగా 30 రోజులగాను మొత్తం ఆదాయం రూ.1,20,82,326లు వచ్చినట్లు తెలిపారు.మిశ్రమ వెండి,బంగారం లభ్యం కాగా తిరిగి హుండీలో వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గుగులోతు వెంకన్న, కానిస్టేబుల్ రాజు, హోంగార్డు శ్రీనివాస్‌రెడ్డి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 163వ జాతీయ రహదారిపై కారు లారీ ఢీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మండలంలో 163వ జాతీయ రహదారిపై పసర పెట్రోల్ పంపు ప్రాంతంలో సోమవారం గోవిందరావుపేట నుండి బస్సుల వైపు వస్తున్న గూడవల్లి భవాని శంకర్‌కు చెందిన కారును ఎటూరునాగారం నుండి వరంగల్ వైపు వెళుతున్న ఇసుక లారీ ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోయినప్పటికిని కారు బాగా దెబ్బతింది. యాజమాని భవాని శంకర్ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు పసర ఎస్సై కరుణాకర్ రావు తెలిపారు. పాలకొండ జంగయ్య మహబూబ్నగర్‌పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.